# నేటిధాత్రి ®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం






శనివారం 13-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 87 రూ॥ 6.00




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




# కూటమి ప్రయోగం మొదటికే మోసం!

## కూటమి ఏపికే పరిమితం!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




- తెలంగాణలో కమల వికాసానికి కూటమి అడ్డంకి!
- ఇప్పుడే బీజేపీ తెలంగాణలో బలంగా వుంది.
- చేజేతులా మళ్లీ చెడగొట్టుకోకండి.
- ఒంటరి పోరే బీజేపీకి బలం.
- ఇంతకాలం పార్టీని నమ్ముకున్న వారికి అవకాశం.
- పొత్తుతో మళ్ళీ అసంతృప్తి ఖాయం.
- కూటమి మూలంగా బలపడేది సైకిల్ మాత్రమే.
- అంతో ఇంతో జనసేనకు మేలే.
- ఎటొచ్చి బీజేపీ నష్టం.
- తొందరపాటు నిర్ణయాలు వద్దు.
- స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా బీజేపీ మరింత బలపడాలి.
- పొత్తతో సీట్లు పంచుకుంటే కొత్త పంచాయతి మొదలౌతుంది.
- సైకిల్ ఎంతో కొంత ప్రభావం వుంటుంది.
- జనసేన దానికి తోడౌతుంది.
- బీజేపీ ఉనికికి ప్రమాదమేర్పడుతుంది.
- **ఇప్పటికే దేశంలో బీజేపీ మసకబారుతోంది.**
- **ఒంటరి పోరే బీజేపీకి ఆశాజనకంగా వుంటుంది.**

హైదరబాద్,నేటిధాత్రి: ఒకసారి, ఒకచోట కలిసొచ్చింది కదా! అని అదే ఫార్ములా ప్రతిసారి కలిసొస్తుందనుకోకూడదు. ఒక వేళ కలిసొస్తుందని నమ్మినా లాభం వుండదు. ఏపిలో కూటమి పనికొచ్చిందని, అదే దారిలో తెలంగాణలో నడుస్తామంటే కుదరదు. కూటమి తెలంగాణలో కూడా విజయం సాధిస్తుందని చెప్పడానికి సైన్సు కాదు. రాజకీయం. రాజకీయాల్లో ప్రతిదానికి ఒక లెక్క వుంటుంది. ఎప్పుడూ ఒకే లెక్క పనికిరాదు. ఒకే సమీకరణం ఎల్లకాలం ఉపయోగపడదు. కాలాన్ని బట్టి, పరిస్ధితులను బట్టి ఫలితాలు రావొచ్చు. కాలం కలసి రాకపోతే తిరగబడొచ్చు. ఏపిలో కలిసొచ్చిన కూటమి తెలంగానలో వికటించొచ్చు. తొందరపాటు నిర్ణయాలు, ప్రయోగాలు, పొత్తులు విఫలం కావొచ్చు. తెలం గాణలో బలపడాలంటే కూటమి బిజేపికి అడ్డంకిగా కూడా మారొచ్చు. బిజేపి తన బలాన్ని తక్కువగా అంచనా వేసుకొని కూటమితో జతకడితే మొదటికే మోసం రావొచ్చు. బిజేపి ఉనికికే ప్రమాదం రావచ్చు. దేశ వ్యాప్తంగా బిజేపి బలహీనపడుతున్నా, తెలంగాణలో బలపడుతోంది. ఇప్పుడు మంచి ఊపులో వుంది. పుంజుకునేందుకు అవకాశం వుంది. జోరు దశలో వుంది. ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారన్నది పార్లమెంటు ఎన్నికలతో తేలిపోయింది. ప్రజల తీర్పు స్పష్టతనిచ్చింది. సరిగ్గా శాసన సభ ఎన్నికల ముందు బండి సంజయ్‌ను దింపేసి పెద్ద తప్పు చేసింది బిజేపి. ఆ ఎన్నికల్లో తనను తానే బిజేపి ఓడించుకున్నది. స్వయంకృతాపరాధం చేసుకున్నది. ఇప్పుడు కూటమి కట్టి మరో తప్పు చేయొద్దు. తప్పటడుగు వేయొద్దు. కోరి కోరి మరోసారి ఓటమిని కొని తెచ్చుకోవద్దు. తెలంగాణలో తెలుగుదేశంతో దోస్తీ బిజేపికి లాభం కన్నా, నష్టమే ఎక్కువ. రాజకీయాల్లో రెండు రెళ్లు ఎప్పుడూ నాలుగు కాదు. ఇక్కడ లెక్కలు వేరు. అంచనాలు ఎన్నికల్లో తారు మారు. గత చరిత్రలో జరిగింది ఇదే...తెలుగుదేశం పార్టీకి జరిగిన లాభం ఎక్కువే. ఇప్పుడు కూడా చంద్రబాబు అదే ఫార్ములాతో వస్తున్నారు. బిజేపికి ఆశలు కల్పిస్తున్నారు. ఆఖరుకు ఆటలో బిజేపిని ఆటలో అరటి పండు చేస్తారు. తెలుగుదేశం పార్టీ కన్నా, తెలంగాణలో బిజేపి పునాదులు బలంగా వున్నాయి. తెలంగాణలో సీమాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు క్రియాశీలకపాత్రపోషించే స్ధాయిలోనే వున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల రాజకీయాలను తారు మారు చేసే స్ధితిలోనే వున్నారు. అలాంటి సీమాంధ్ర ప్రజలు తెలుగుదేశంను కోరుకున్నంత బలంగా బిజేపిని కోరుకోరు. ఇది ముఖ్యంగా బిజేపి నాయకులు తెలుసుకోవాలి.

**బిజేపి అడ్డుపెట్టుకొని ఏపి. సిఎం. చంద్రబాబు తెలుగుదేశం పార్టీ తెలంగాణ ఏలేందుకు కృషి చేస్తాడే తప్ప, బిజేపికి అధికారం అప్పగించాలనుకోరు.**

ఎందుకంటే గతంలో అనేక సంఘటనలున్నాయి. తెలుగుదేశం నాయకుడు చంద్రబాబు ఎప్పుడూ తన రాజకీయం కోసం ఎటు నుంచి ఎటైనా వెళ్తారు. ఎన్ని సార్తైనా యూ టర్న్‌లు తీసుకుంటారు. గత ఎన్నికల్లో చంద్రబాబు బిజేపితో జతకట్టడంతో వున్న ఆంతర్యం తెలంగాణ బిజేపి నేతలకు తెలియంది కాదు. అయినా తెదేపాతో భవిష్యత్తులో జత కట్టాలనుకుంటే నిండా మునగడం ఖాయం. తెలంగాణలో బిజేపికన్నా, తెలుగుదేశమే బలంగా వుంటుంది. ఇది ఎవరు నమ్మినా, నమ్మకపోయినా నిజం. కాకపోతే తెలుగుదేశం పార్టీ ఇప్పుడు నిద్రాన స్ధితిలో వుంది. అంతే..తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తులేదు. బిజేపితో జతకడితే తెలుగుదేశం పార్టీకి మేలు జరుగుతుంది. అంతే కాని బిజేపికి ఒక్కశాతం కూడా అదనంగా ఉపయోపడే అవకాశంలేదు. ఇక దేశ రాజకీయాల్లో వచ్చే ఎన్నికల నాటికి పరిస్ధితులు ఎలా వుంటాయన్నది ఎవరూ అంచనా వేయలేకపోవచ్చు. ఈ పార్లమెంటు ఎన్నికల్లోనే బిజేపి పూర్తి మెజార్టీ సాధించలేదు. ఎన్డీయే పక్షాల మీద ఆధారపడి రాజకీయం చేయాల్సి వస్తోంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అందువల్ల బిజేపి జాతీయ నాయకత్వం ఇప్పుడు తెదేపా గీసిన గీత దాటకుండా పనిచేస్తుందే గాని, చంద్రబాబు దూరం చేసుకునే అవకాశం లేదు. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో ఇదేకూటమి ఏపిలో కలిసి పోటీచేసింది. గెలిచింది. అప్పుడు కేంద్రంలో బిజేపి పూర్తి మెజార్టీ సాధించింది. పొత్తు ధర్మం వదిలేసింది. దాంతో ఏపికి ఇవ్వాల్సిన ప్రత్యేక హెూదాకు కొర్రీలు పెట్టింది. అమరావతికి ఇవ్వాల్సిన నిధులకు గండి కొట్టింది. పోలవరానికి పూర్తి మద్దతు ఆపేసింది. దాంతో చంద్రబాబు యూ టర్న్ తీసుకున్నారు. బిజేపికి జెల్ల కొట్టారు. జాతీయ స్ధాయిలో బిజేపి మరింత బలపడింది. ఏపిలో చంద్రబాబు పార్టీ ఓడిపోయింది. ఆ ఎన్నికల్లో చంద్రబాబు ఎన్ని విన్యాసాలు వేసినా, ప్రజలు పట్టించుకోలేదు. ఆయనను గెలిపించలేదు.

**2024 ఎన్నికల్లో మళ్లీ చంద్రబాబు గెలుస్తానన్న ఆశ పెద్దగా లేదు. దాంతో బిజేపి పంచన చేరాడు.**

బిజేపి పెద్దల ఆశీస్సుల కోసం పడిగాపులు కాశాడు. పవన్ రాయబారిని చేసుకున్నాడు. ఎట్టకేలకు బిజేపిని ప్రసన్నం చేసుకున్నాడు. జాతీయ స్ధాయిలో బిజేపి ముఖ్యంగా ఉత్తరాదిన కొంత ఇబ్బందికనిపించి, తెలుగుదేశంతో జరకట్టారు. ఎప్పుడైనా మోడీ అంచనాలే నిజమయ్యాయి. కాని బాబు అంచనాలు ఏనాడు నిజం కాలేదు. ఇది ముఖ్యంగా బిజేపితెలంంగాణ నాయకులు తెలుసుకోవాలి. ఇప్పటికైనా జాతీయ స్ధాయి నాయకత్వ సూచనలు ఆదారం చేసుకొని నడిస్తే బాగుంటుంది. గత శాసన సభ ఎన్నికల ముందు తెలంగాణలో బిజేపి బలంగా తయారైంది. కాని ఉన్న ఫలంగా జాతీయ స్ధాయి నాయకుల మీద ఒత్తిడి తెచ్చి బండి సంజయ్‌ను తప్పించారు. తమ కళ్లను తామే పొడుచుకున్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణలో బిజేపి అధ్యక్షుడు బండి సంజయ్ వుంటే, ఫలితాలు మరో రకంగా వుండేవన్నది ఎవరూ కాదనలేని సత్యం. అయినా ఆయనిచ్చిన ఊపుతో అసెంబ్లీ కూడా 8 సీట్లు సాధించింది. పార్లమెంటులో కూడా నాలుగు సీట్లు పెంచుకొని, 8కి పెరిగింది. గడచిన నలభై ఏళ్లలో తెలుగుదేశంతో జరకట్టినా ఏనాడు బిజేపికి ఇన్ని సీట్లు దక్కలేదు. ఏపిలో జరిగిన ఎన్నికల్లో గెలుస్తామో...ఓడుతామో అన్న సందిగ్ధంలో వున్నా, చంద్రబాబు బిజేపికి కోరినన్ని సీట్లు ఇవ్వలేదు. ఇక్కడ తెలంగాణ బిజేపి నేతలు ఈ విషయాన్ని గమనించాలి. రేపటి రోజు తెలంగాణలో కూడా చంద్రబాబు అడిగినన్ని సీట్లు ఇచ్చే అవకాశం వుండదు. ఈ నెలలోనే మరోసారి ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు తెలంగాణ శ్రేణులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కమిటీలు కూడా ప్రకటించేందుకు సిద్దమౌతున్నారు. త్వరలో స్ధానిక సంస్ధల ఎన్నికలు జరగాల్సి వుంది. వాటికి ఏడాది సమయం కూడా పట్టొచ్చు. ఈ గ్యాప్‌లో తెలుగుదేశం పార్టీ ఊరూర జెండా కార్యక్రమం చేపట్టే అవకాశం వుంది. ఎంతో కొంత బలపడేందుకు అవకాశం దక్కించుకుంటుంది. ఆ ఎన్నికల్లో బిజేపి, జనసేన పొత్తుతో వెళ్లేందుకు సిద్దపడతారు. ఎన్ని పంచాయితీలు గెలిచామన్నది లెక్కలేసుకుంటారు. ఎన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నామన్నదానితో ముందు అడుగులు వేస్తారు. ఎన్ని జడ్పీటీసిలు గెలిచి, జడ్పీలపై జెండా ఎరిగిందన్నదానిపై దృష్టిపెడతారు. దాంతో బిజేపి లెక్కలు తలకిందులు చేస్తారు. తెలంగాణలో బలపడతారు. బిజేపికి సీట్లు ఇచ్చే విషయంలో పేచీ పెడతారు. ఇది బిజేపి ముందు తెలుసుకోవాల్సిన అంశం. అందువల్ల తెలుగుదేశంతో పొత్తు విషయం వస్తే మాత్రం ఆ పార్టీకే సీట్లు ఇచ్చే స్ధితికి బిజేపికి చేరాలి. తెలుగుదేశం విధానాలు ఇంకా ఇప్పటి బిజేపి నేతలకు పెద్దగా తెలియదు. గతంలో 2009 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తెలుగుదేశం పొత్తుతో ఎన్నికలకు వెళ్లాయి. అప్పుడు తెరాస పూర్తి స్ధాయిలో తెలుగుదేశం పార్టీకి సహకరించింది. కాని తెలుగుదేశంపార్టీ బిఆర్ఎస్‌కు అనుకున్నంతగా సహకరించలేదు. ఇది చంద్రబాబు రాజకీయ వ్యూహంలో ఒక భాగం. భవిష్యత్తులో ఇదే విధానాన్ని బిజేపి విషయంలో అమలు చేస్తారు.

నిఖార్సయిన వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY
Saturday 13-7-2024 Page :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 86 Rs 6.00


నేటిధాత్రి TELUGU DAILY
## రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు
"ఆంధ్రప్రదేశ్"లోని అని జిల్లాలకు
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు "మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999




# New Leadership For 'Navyandhra'

## Chandrababu Rule Again Started On Telugu Land

Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# Telugu Yuvatha General Secretary Animini Ravi Naidu chat with 'Netidhatri' Editor Katta Raghavendra Rao

- 'Babu is my god and Lokesh will be future leader for Andhra Pradesh
- Non-stop development of Andhra Pradesh
- We can see 'Chandra Chanakyam' in politics
- First preference to welfare of the people
- We can see the flourishing rule of Satavahanas in Andhra
- Chandrababu administration will be like Guptas
- 'Janmabhumi' launched three decades back
- He got recognition to Hyderabad at International level
- He is the architect of Cybarabad
- He will bring past glory to Pattiseema
- Chandrababu introduced Technical education for students
- He laid foundation for recognition of Telugu people
- He played key role in making Hyderabad as Software centre
- Now he is keen to develop Amaravathi
- Five years back he brought kia car industry to Andhra Pradesh
- Within two years Amaravathi will get its place in world map
- Now he determined to complete Polavaram
- His aim is to transform Rayalaseema into land of pearls!
- Konaseema will appear with new glory
- He is determined to bring investments into the state
- He want to make the dreams of youth into reality
- Within five years Amaravathi will become equivalent to other cities
- He is like 'Rayalu' in running the politics
- Chandrababu name will remain forever in the history of Telugu people

నిష్పక్షపాత వార్తల నిజరూపం
వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
TELUGU DAILY




శనివారం 13-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 87 రూ॥ 6.00

## జగన్ మూర్ఖానికి మూల్యం
# చెల్లించుకున్న ఏపి



- అమరావతిని దెబ్బతీయడంతో ఆగిన అభివృద్ధి
- పోలవరం ఆలస్యం కావడంతో పురుగతి వెనక్కి
- మహిళా, యువశక్తి వినియోగంతో ముందుకు
- చిట్‌చాట్‌లో చంద్రబాబు ఆవేదన

**విశాఖపట్టణం,నేటిధాత్రి:**
సీఎం జగన్ ఒక మూర్ఖడని.. రాజధాని అమరావతిని చంపేశారని టీడీపీ అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతి ఉండి ఉంటే చాలా అద్భుతమైన నగరంగా ఉండేదన్నారు. హైదరాబాద్‌ను ఆనాడు అభివృద్ధి చేసానని.. ఈ రోజు అది

12లో

# చెత్తతో సంపదను సృష్టిద్దాం



- ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే మనుగడ
- పంచాయితీల్లో చెత్తతో అనేక ఉపయోగాలి
- నీటి కాలుష్యాన్ని అరికట్టాలన్నదే సంకల్పం
- పిఠాపురం నుంచే ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

12లో



# 16న కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం భేటీ

- ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం... ధరణిపైనా చర్చ
- లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్
- విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం
- వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం

12లో

## ఒడిషా నైనీలో
# సింగరేణి తవ్వకాలు

- తవ్వకాలకు సహకరించాలని భట్టి వినతి
- సీఎం మోహన్ చరణ్ మాంజీతో భట్టి చర్చలు
- పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చిన సీఎం



**భువనేశ్వర్,నేటిధాత్రి:**
ఒడిశాలోని నైనీ వద్ద సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు గని ప్రాజెక్టులో తవ్వకాలు చేపట్టేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీని కోరారు. దీనిపై స్పందించిన ఒడిశా సీఎం నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాని భరోసా ఇవ్వడంతో పాటు, తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నైనీ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం భట్టి విక్రమార్క..అధికారుల బృందంతో కలిసి ఒడిశా సీఎంను శుక్రవారం ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఒడిశా ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి.. సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని తెలిపారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని చెప్పారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకు ఒడిశా సర్కార్‌కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని

12లో



# ఏపిలో ఇక రోడ్లకు మహర్దశ

- తోణం రోడ్ల రిపేర్లకు ఆదేశాలు
- అధికారులతో సమీక్షించిన సీఎం

12లో

# ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం



- ప్రజాధనం సద్వినియోగం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ
- ప్రజాభిప్రాయాలను అసెంబ్లీలో చర్చించి పథకం అమలు
- రైతులను రెచ్చగొట్టే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి
- అర్హులైన రైతులకే పథకాలు అందాలన్నదే మా లక్ష్యం
- వనపర్తి అభిప్రాయ సేకరణలో మంత్రుల స్పష్టీకరణ

**వనపర్తి,నేటిధాత్రి:**
రైతులకు తాము ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని రెవెన్యూ,సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాధనం సద్వినియోగం చేయాలనే రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. రైతుభరోసాను

12లో



# బ్రాహ్మణ సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

- బ్రాహ్మణ పరిషత్‌ను నిర్వీర్యం చేసే కుట్ర
- మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బ్రాహ్మణ సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీమంత్రి హరీశ్ రావు విమర్శించారు.

12లో



# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎందుకీ తాత్సారం

- కేసీఆర్‌ను అరెస్ట్ చేయడంలో మీనమేషాలు
- కొత్త రేషన్ కార్డుల హామీ ఏమయ్యింది
- మీడియా సమావేశంలో ఎంపి రఘునందన్ విమర్శలు

12లో

# దారుణంగా రేవంత్ సర్కార్



## పాలన గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ప్రజల ప్రాణాలు గాలిలో దీపాలైనయ్ : కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల పాలనలో సర్కార్ వైద్యానికి జవసత్వాలు ఇచ్చింది కేసీఆర్ సర్కార్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే దశాబ్దాల దుస్థితి నుంచి చలో పోదాం పదరో సర్కార్ దవాఖానకు అనే ధీమాను తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే ఆయన స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన ఆరు నెలల్లోనే సర్కార్ దవాఖానాల్లో కనీసం మందు గోళీలు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇంత దారుణమైన దుస్థితికి దిగజార్చింది రేవంత్ సర్కార్ అని మండిపడ్డారు.




పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల యినయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## గాంధీ భవన్‌కు.. తెలంగాణ భవన్‌కు
# తేడా లేదు



- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- భాజాపా కార్యవర్గ సమావేశంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరుల

12లో



# ఎంపీ వద్దిరాజును కలిసిన మున్నూరుకాపు నాయకులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్నూరుకాపు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు

మున్నూరుకాపు సంక్షేమ సంఘం కేసముద్రం అధ్యక్షులు చందా గోపి, కోశాధికారి సింగంశెట్టి యాకాంతం, నాయకులు కమటం శ్రీనివాస్,బనిశెట్టి వెంకటేష్, మామిడి శోభన్, మామిడి అశోక్ తదితరులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో కలిసి కొద్దిసేపు సమావేశమై ఇష్టాగోష్టి జరిపారు.

# సుప్రీంకోర్టులో కేజీవ్రాల్ కు ఊరట




## ఢిల్లీ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు ఊరట లభించింది. ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఢిల్లీ లిక్కర్ ఈడీ మనీలాండరింగ్ కేసులో ఆయనకు ధర్మాసనం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, బెయిల్ కేసులో అరెస్టయినందున ఆయన తిహార్ జైల్లోనే ఉండనున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో తన అరెస్ట్ అక్రమం అని కేజ్రీవాల్ వేసిన పిటిషన్ ను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసినట్టు జస్టిస్ సంజీవ్ కన్నా ధర్మాసనం తెలిపింది. గత నెల 27వ తేదీన ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తిహార్ జైల్లో కేజ్రీవాల్ ఉన్నారు. ఢిల్లీ మద్యం విధానం మనీలాండరింగ్ కేసులో ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో సవాలు చేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్త నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్ పై విచారణ జరిపింది. కేజ్రీవాల్, ఈడీ వాదనల అనంతరం మే 17న తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది. ఆ తరవాత జూన్ 20న కేజ్రీవాల్‌కి రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయగా... మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది.

# త్వరలోనే కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పి విలీనం



- ఆ పార్టీలో ఇక మిగిలేది నలుగురు మాత్రమే
- కార్పోరేట్ కంపెనీలా మారిన బిఆర్ఎస్
- కేసీఆర్‌ను కలిసేందుకు కూడా కష్టాలు పడాల్సిందే
- అహంకారం..నిరంకుశం ఉన్నచోట ఎవరూ ఉండరు
- ఎమ్మెల్యే దానం సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
త్వరలో బీఆర్ఎస్ఎల్పీ.. కాంగ్రెస్ లోవిలీనం

12లో




# Telugu Yuvatha General Secretary Animini Ravi Naidu chat with 'Netidhatri' Editor Katta Raghavendra Rao

HYDERABAD,NETIDHATHRI:

The self confidence of Andhra Pradesh Chief Minister Chandrababu Naidu is really great. His performance is added like lustre to his confidence leads to give best results. No one is equal to Chandrababu in achieving the assigned goals. His main aim is to fill the lustre in the eyes of Telugu people. In his view, nothing is more than the welfare Telugu people. This is the main reason, for his rejection to play key role in National politics. For this cause he simply confined to State Politics. He always struggled for the growth of Telugu people. He faced up and downs in his prolonged political career. When he was in down he never fell in depression and when he was in rise, never shown his egotism. That is the specific nature of Chandrababu. Whenever he happened to face defeat, again he worked with great enthusiasm and passion to achieve what he wants! Telugu people also whenever they happened to look for proper leadership, they use to choose Chandrababu only because they have belief on him as great leader who has vision to show right path towards development. There is no surprise to say that Telugudesam party is created only for the sake of Telugu people. Its main aim is to protect the pride and self respect of the Telugu people. After the advent of Chandrababu in politics, new changes in politics entered and new way of thinking has been introduced. He tried to induct new enlightenment in the land of Telugus by successfully involving the people in every project or work taken up by the government. This attitude of Babu we can see in making Amaravathi as Capital city. People handed over their 50000 acres of land for the development of capital city with keeping great belief on Chandrababu. Such type confidence expressed by the people on their leader had never seen in the history of world politics. For this purpose he unveiled 'land pooling' and made the people as stake holders in this project. Chandrababu is a visionary leader with long term plans. During the period of United Andhra Pradesh, when severe drought conditions prevailed in the state, he introduced new methods in farming those caused the farmers to recover from their losses. He is the leader who thought about farmers of Telangana and Rayalaseema where water facilities are less. He tried to introduce crops those require less water and suitable for those lands. He is only the leader who unveiled new projects for the sake of the state people. It is not easy to complete Pattiseema like projects within 11months of period. This was successfully achieved by Chandrababu. Really speaking we never come across such visionary leader who has multidimensional knowledge.

In politics he is considered as 'Chanikya'. He always tried to make the people stakeholders in politics. Such a talent we never see in any other leader. In 1999 YSR tried his level best for achieving the power but Chandrababu with his counter politics successfully foiled the attempts of Congress party to come into power. Within five year after coming to power Chandrababu totally transformed Hyderabad. By that time no fly over was seen in Hyderabad. Chandrababu within five years had become successful in constructing 13 flyovers in the capital city. This not only transformed the city but also gave solution for growing traffic problems. Telugutalli fly over near Secretariat completed during his tenure only. He brought investments to the city. He is the main cause to built Cybarabad and brought revolution in the field of technology. With his contributions Hyderabad became IT hub. Without having affection on people and dedication on development all these are not possible. At the same time a leader must have the talent to solve the problems those time to time arise and posses the broad mind to introduce welfare schemes to poor and down trodden people. All these things are enough to consider him as visionary leader who has multidimensional characteristics.

He has great vision in selecting Amaravathi as Capital city. In ancient days all civilisations had developed on the banks of rivers. Water facility is essential for the flourishing of any culture. Keeping this in his mind he selected Amaravathi that lies on the banks of River Krishna. Greenery of wet lands one side and Amaravathi on the other adorn the city like jewellery. He wanted to make Amaravathi to flourish for another thousand years. If Chandrababu not defeated in 2019 elections, by this time Amaravathi might have became like Hyderabad. In between 2014-19 Chandrababu laid strong foundations for Amaravathi. Now again he came to power. The fate of Amaravathi now will flourish its speed of growth. When compared to previous politics before the formation of Telugudesam party during United Andhra Pradesh present politics have been totally changed. After the formation TDP social justice came into limelight. TDP gave new definition to politics by incorporating the backward people in the politics. This is only party gave opportunities to B.Cs from local level to state level politics. At the same time women also gave prominent place in the politics. For this purpose Chandrababu provided 50% reservation for women. If you continue to speak like this, there is no leader in the country as like Chandrababu to give prominent place to women.

Three decades back he introduced Janmabhoomi where people were made stake holders in this scheme. He not only transformed Hyderabad as IT hub and introduced modern technical education in the state. Under his rule Software had grown to new heights. Five years back he brought kiya car factory into the state. He launched Amaravathi. Now under his leadership Amaravathi will totally transformed and becomes like metropolitan city. Polavaram will be completed and Konaseema will regain its glory. He will bring investments into the state and turn it as manufacturing hub. With new way of thinking skill development will be taken up. He wants to population count depending on their skill and wants to provide opportunities as per their talent. Really speaking this is visionary idea which never thinks by other leaders. It is not that much easy task but if it becomes success, technically skilled youth in the state will get suitable jobs as per their faculty. This is nothing but a revolution in providing opportunities to youth. His politics are like 'Srikrishna-devaraya' those facilitate the state to achieve previous glory.

Scan QR to hear and read this news in our Netidhatri

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

13-07-2024 శనివారం

## గ్రామ పంచాయతీ కార్మికులకు నిత్యవసర వస్తువులు బియ్యం పంపిణీ

**బీఆర్ఎస్ జీల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్.**



**కారేపల్లి, నేటిధాత్రి :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని పారిశుధ్య సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు ప్రభుత్వ అధికారులు ఇవ్వకుండా ఉండటంతో వారి పరి స్థితి అగమ్యగోచరంగా తయారైంది వారి పరిస్థితులను తెలుసుకొన్న బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ సింగరేణి గ్రామ పంచాయతీ కార్మికులకు 50 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులను వారికి అందించి ఆదుకున్నారు.

## నేటిధాత్రి కథనానికి స్పందించిన సింగరేణి మండల అధికారులు

**మండల కేంద్రములో దోమల మందు కోట్టిన గ్రామ పంచాయతీ సిబ్బంది.**







**కారేపల్లి, నేటిధాత్రి :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం లోని గ్రామాల్లో దోమల నివారణకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోని మండలం లోని అన్ని గ్రామాల్లో దోమల నివారణకు మందు కోట్టాలని మురుగు గుంటల్లో బ్లిచింగ్ పౌడర్ చల్లలని వర్షా కాలం సిజన్ వ్యాదులు వచ్చే అవకాశం ఉంటుంది కారేపల్లి నేటిధాత్రి దినపత్రికలో వచ్చిన వార్త కు స్పందించి



సింగరేణి మండల అదికారులు గురువారం రాత్రి సమయంలో కారేపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది చేత మండల కార్యాలయం వద్ద నుండి మెయిన్ రోడ్డు పెరుపల్లి వెళ్ళే రైల్వే గేటు సమిపం వరకు దోమల మందును కోట్టినారు. ఇదేవిదంగ మండలంలోని అన్ని గ్రామాల్లో దోమల నివారణకు మందు కోట్టాలని ప్రజలు అబిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఆషాఢం వచ్చింది.. గోరింటాకు పండింది..



- మహిళలు ఆషాడంలో ఆనందంగా జరుపుకునే గోరింటాకు పండుగ
- అందం...ఆరోగ్యం...అతివలకు....

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :** గోరింటా పూసింది కొమ్మ లేకుండా మురిపాల అరచేత మొగ్గ తొడిగింది అన్నాడు ఓ సిని కవి. కృత్రిమ ఎరుపు కంటే ఆరోగ్యం ఇచ్చే గోరింట మిన్న అషాడం వచ్చింది అంటే చాలు గోరింటాకు ప్రతి ఒక్క మహిళలకు గుర్తొస్తుంది. ఆషాడ మాసం ముగిసే లోపు ఒక్కసారైనా గోరింటాకు పెట్టుకోవాలని పూర్వికులు చెబుతారు. అందుకే ఆషాడం అంటే గోరింటాకు పండుగ అంటారు. గోరింటాకు చేతులకు పెట్టుకొని యువతులు ఎంతో మురిచిపోతూ ఉంటారు. శుభకార్యాలు పండుగలు ఆషాడ మాసంలోనే, ఔషధణాలు గోరింటాకుల్లో ఎక్కువగా ఉంటాయి. ఇటీవల కాలంలో మహిళలందరూ ఒకేచోట చేరి మెహందీ పడుగ గాను చేసుకోవడం. కిట్టి పార్టీలో కూడా ఆషాడ మొహింది పేరిట కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహిళలు ఒకచోట గోరింటాకు పెట్టుకునేటప్పుడు మహిళలు ఎంతో సందడిగా ఉత్సాహంతో ఉంటారు. చర్మవ్యాధులు రాకుండా వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకుంటే చర్మవ్యాధులు రాకుండా రక్షించుకోవచ్చు అనేది ఎప్పటి నుంచో వస్తున్న మన సంప్రదాయం ఆరోగ్య రహస్యం, ఆషాడ మాసంలో వర్షాలు ఎక్కువగా కురవడంతో పొలాలు బురదగా మరి క్రిమికీటకాలు వస్తుంటవి. మహిళల పొలాల్లో వరినాట్లు వేయడం వలన చేతులు కాళ్ళకు బురద అంటుకుంటుంది. ఈ ఆషాడ మాసంలో మైదాకు పెట్టుకుంటే చర్మ వ్యాధులు రాకుండా కాపాడుతాయని వైద్యులు పలువురు చెబుతున్నారు.

### ఆషాడ మాసం యొక్క ప్రత్యేకత...

ఆషాడ మాసంలో ఏదో ఒక రోజు గోరింటాకు పెట్టుకోవాలి అనేది మన పూర్వీకులు చెప్పిన సంప్రదాయం. ఆనాటి నుండి సాంప్రదాయాలు అదేవిధంగా నేటి వరకు కొనసాగుతున్నాయి. గోళ్ళకు రంగును ఇచ్చే గోరింటాకు సఖరంజని అనే పేరు కూడా ఉంది. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నేటి ఆధునిక కాలంలో గోరింటాకు పేరుతో రకరకాల కోన్లూ పేస్టులు మహిళలకు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఆ కోన్లు పేస్టులు రంగును అందాన్ని ఇస్తాయి తప్ప వాటిలో ఎలాంటి ఔషధ గుణాలు ఉండవు.

### గోరింటాకు ప్రయోజనాలు...

మైదాకు వేళ్లకు పెట్టుకోవడం, గోళ్ళు పెలుసు బారిపోకుండా కాపాడుతుంది. ఆకులే కాకుండా పూలు, వేర్లు, బెరడు విత్తనాలు కూడా ఔషధ యుక్తాలే. వీటితో శరీరంలోని ఎలర్జీను దూరం చేసుకోవచ్చు. బోధకాలు వ్యాధి ఎలాంటి దరిచేరదు. నెలకు ఒకసారి గోరింటాకు ముద్దను తలకు ప్యాక్ చేసుకుంటే జుట్టు బలపడి రాలదుంటాకు ఉంటుంది. గోరింటాకు పొడి కాచిన నూనె వాడడం చిట్కా వైద్యంలో ఒకటి. గోరింటాకు ముఖ్యంగా ఒంట్లో వేడిని తగ్గిస్తుంది..



### 1.గోరింటాకు తయారు చేసే విధానం... జిమ్మిడి లోకేశ్వరి



మైదాకులో చింతపండు చేసి మధ్యలో కొద్దిగా మజ్జిగ్నా వేసి రోట్లో రుబ్బాలి. మిక్సీ లోన నాణ్యమైన గోరింటాకు ఇత్తలూ ఆకులు పొడిని వేడి నీళ్ళలో కలిపి రాత్రంతా నానబెడితే మంచి రంగులోకి మారుతుంది. మెహందీకు కాపా పొడిని కలిపి రాత్రంతా నానబెట్టాలి. తర్వాత రోజు పెట్టుకోవాలి దీంతో కాపీ బ్రౌన్ కలర్లో పండుతుంది. నెంబర్ వసంతంలో పంచదార తయారు చేసుకోవాలి. పెన్నాకు కాపీ పొడిని కలిపి రాత్రంతా నానబెట్టాలి తర్వాత రోజు పెట్టుకోవాలి.

### సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక.. 2. జాడి సరిత . తాటిగూడెం

ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం అనేది సంస్కృతి సాంప్రదాయంగా వచ్చే ఆనవాయితీ, వర్షాకాలం వస్తే ఆరోగ్య బారిన పడకుండా గోరింటాకు శరీరానికి వెచ్చద నాన్ని ఇస్తుంది. ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతుంది. అని తాటిగూడెం జాడి సరిత నేత తెలిపారు.

### చిన్ననాటి నుండి వస్తున్న ఆచారం : 3.దుర్గం స్వాతి

ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం అనేది చిన్ననాటి నుండి ఒక ఆనవాయితీ చిన్నతనం నుండి గోరింటాకు పెట్టుకుంటున్నాను. గోరింటాకును పోసి రోట్లో వేచి దంచి పాడపాడుతూ ఒకే చోటకు చేరి గోరింటాకును పెట్టుకునే వాళ్ళం అని దుర్గం స్వాతి అన్నారు.

### 4.గాజులు ఇచ్చి పుచ్చుకుంటాం : దుర్గం సుష్మ

ఆషాడం వచ్చింది అంటే గాజులు ఇచ్చిపుచ్చు కుంటాం. ఆషాడం వచ్చిందంటే ముందుగా గుర్తొచ్చేది గోరింటాకు. అందరం ఒకేచోట చేరి గోరింటాకు పెట్టుకోవడంతో గాజులు ఇచ్చిపు చ్చుకుంటాం. అమ్మవారికి పూజలు నిర్వహించి గోరింటాకు పెట్టుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుందని దుర్గం సుష్మ తెలిపారు.

### 5.అనాదిగా వస్తున్న ఆచారం : గోగు అనిత.

గోరింటాకులో మంచి ఔషధ గుణాలు ఉన్నాయి. గోరింటాకు పెట్టుకోవడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. సాంప్రదాయమే కాకుండా వాతావరణంలో వచ్చే మార్పుల వలన శరీరంలో వచ్చే మార్పులను తొలగించే మంచి ఔషధం గోరింటాకు ఉంది. అందుకే ఆషాడంలో తప్పకుండా గోరింటాకు పెట్టుకుంటాం అని గోగు అనిత అన్నారు.

### 6.సంప్రదాయం... ఔషధం: జాడి దీపిక..

మైదాకు చేతులకు పెట్టుకోవడం సంప్రదా యంతో పాటు మంచి ఔషధం. ఇది పూర్వం నుంచి వస్తున్న ఆచారం. నేడు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కోన్లు వచ్చాయి. కోన్లను వాడాల్సి వస్తుంది. మంచి కంపెనీలకు చెందిన గోరింటాకు కోన్లలో ఎలాంటి సైడ్ ఎఫె క్లలు ఉండవు. శుభకార్యాలకు మహిళలు తప్పక మైదాకు పెట్టుకుంటున్నారు అని కరకగూడెం జాడి దీపిక అన్నారు.

## లక్షెట్టిపేటలో పోలీసుల కార్డన్ సర్చ్



**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:** పట్టణంలోని గోదావరిరోడ్డు వీకర్ సేక్షన్ కాలనిలో పోలీసుల కార్డాన్ సర్చ్ నిర్వహించారు. ఈసర్చ్ లో సుమారు 30 బైకులు, 2 ఆటోలను స్వాధీనం చేసుకొని విచారణ చెప్పట్టారు. ఈసందర్భంగా సిఐ నరేందర్ సర్ మాట్లాడుతూ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా కార్డాన్ సర్చ్ నిర్వహిచడం జరుగుతుందన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని, వాటికి బానికై జీవితాన్ని నాశనం చేసుకోకూడదన్నారు, కాలనీలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి వాహన దారుదు వాహనాల పత్రాలను వాహనంతోపాటు ఉంచుకోవాలని, రాష్ డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు. గంజాయి, డ్రగ్స్ లాంటివి అమ్మితే చాలా పెద్ద నేరమని వాటి జోలికి పోయి కేసుల్లో ఇరుక్కోకుడదని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్సై సతీష్, ఎస్సై-2 తానాజీ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పచ్చి పాల భద్రయ్య భూవివాద సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

**రైతు భూమిని తిరిగి అప్పగిం చేటందుకు అంగీకరించిన మాజీ ఆర్టీఐ కమిషనర్..**



**కారేపల్లి, నేటిధాత్రి :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలోని ఆల్యితండా గ్రామం సమీపంలో గల వ్యవసాయ భూమి పచ్చిపాల భద్రయ్య కు చేందిన.ఒక ఎకరం ఇరువై గుంటలు భూమి కబ్జాకు గురైందని అట్టి భూమినీ గత ప్రభుత్వం హయాంలో ఆర్టీఐ కమిషనర్ కుటుంబ సభ్యులు కబ్జాకు పాల్పడ్డారని రైతు పచ్చిపాల భద్రయ్య కుటుంబ సభ్యులు ఆరోపిస్తు పలుమార్లు ఆందోళనకు దిగారు అయితే ఇదే విషయం భద్రాచలం ఐటిడిఏ కోర్టులో ఉండగా మాజీ కమిషనర్ భార్య కొంత మందిని వెంటబెట్టుకొని వచ్చి భద్రయ్య కు చెందిన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్లతో భూమిని దున్నుతుండగా భద్రయ్య అతని కుటుంబ సభ్యులు అడ్డుకునేటందుకు ప్రయత్నం చేశారు దీనితో భద్రయ్య పాలి వారి కుటుంబ సభ్యులను వారు అడ్డు పెట్టుకోవడంతో మనస్థాపంకి గురైన భద్రయ్య అక్కడే పురుగుల మందు తాగి పడిపోవడంతో ఇది గమనించిన అతని కుటుంబ సభ్యులు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆస్పటల్ కు తరలించారు భద్రయ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా ఈ విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాస్పిటల్ కి వెళ్లి భద్రయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు . రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అనంతరం ఇట్టి విషయంపైన ఎమ్మెల్యే నివాసంలో ఇరు వర్గాల వారిని పిలిపించి ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ పెద్దల సమక్ష్యంలో నిజ నిజాలు తెలుసుకొని ఆ భూమి పచ్చి పాల భద్రయ్య దే అని వారితో మాట్లాడి కబ్జాకు గురైన పచ్చిపాల భద్రయ్య భూమిని తిరిగి అప్పగించేటందుకు ఆర్టిఐ మాజీ కమిషనర్ అంగీకరించడంతో పాటు పరస్పరం ఒకరిపై ఒకరు పెట్టుకున్న కేసులను తిరిగి వెనక్కి తీసుకుని రాజీపడే విధంగా ఎమ్మెల్యే సమక్షంలో మాట్లాడుకొని భద్రయ్య భూమి కబ్జా సమస్యను వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిష్కరించడంతో పాటు పచ్చిపాల భద్రయ్య కుటుంబానికి భూమిని తిరిగి అప్పగించుటకు ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి భద్రయ్య కుటుంబం ఎంతో రుణపడి ఉంటుందని భద్రయ్య కుటుంబానికి ఎమ్మెల్యే చేసిన న్యాయం గురించి తెలిసిన ఉసిరికాయలపల్లి గ్రామ ప్రజలు పలువురు మండల నాయకులు ఎమ్మెల్యేను అభినందిస్తూ న్యాయాన్ని కాపాడిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని కొనియాడారు.

## పులి గుండాల స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయుల్ని నియమించాలి : జీఎస్పీ




**భద్రాచలం, నేటిదాత్రి :** చర్ల మండలం గురువారం నాడు పులిగుండాల గ్రామంలో సోడి బాలు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పులిగుండాల గ్రామంలో ఐటీడీఏ నుండి నడుస్తున్న ప్రైమరీ స్కూల్లో ప్రధానోపాధ్యాయులను గతంలో సస్పెండ్ చేసిన గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మళ్లీ ప్రధాన ఉపాధ్యాయులను నియమించకుండా గాలికి వదిలేసారని ఆరోపించారు. మారుమూల ప్రాంతంలో నడుస్తున్న జిల్లా పరిషత్ మండల పరిషత్ ఐటీడీఏ స్కూల్ లలో ఉపాధ్యాయులు సమయానికి బడికి రాకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆదివాసి విద్యార్థులకు సరైన విద్యాబోధన అందడం లేదని విమర్శించారు లోన ఏరియాలో నడుస్తున్న స్కూళ్లపై ఐటిడిఏ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఆదివాసి విద్యార్థులకు సరైన విద్యా బోధన అందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మల్లం విష్ణు మల్లం నాని బాబు కనితి సమ్మయ్య మల్లం జగపతి సోడి జగదీష్ మల్లం భద్రయ్య మల్లం తిరుపతమ్మ మల్లం భద్రమ్మ పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ సెంటర్ నీ సందర్శించిన ఎమ్మెల్యే

**ఉప్పల్, నేటిధాత్రి :** రామంతపూర్ పరిధిలోని రాజేంద్ర నగర్‌లో చిన్న పిల్లలకి వేసే వ్యాక్సిన్ సెంటర్ నీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ప్రజలు పిల్లలకి సమయానికి వ్యాక్సిన్ వేయించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , బీఆర్ఎస్ నాయకులు పవన్ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎంపీ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**జైపూర్, నేటిధాత్రి:** చెన్నూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు ఎంపీ గడ్డం వంశీకృష్ణ జైపూర్ మండల కేంద్రంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జైపూర్ మండలంలోని పలువురు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అందవలసిన ప్రతి లబ్ధి చేకూరేల తన సాయి శక్తులకు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ప్రతి పేదింటికి చేయూతనీ అందించే విధంగా చూస్తామని, అర్హులైన సభ్యులందరూ తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు సకాలంలో అందించి ప్రభుత్వం తరఫున చేయూతని పొందాలని తెలియజేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమనీ, తప్పకుండా అన్ని రకాల పథకాలు అన్ని వర్గాల వారికి అందించి తీరుతామని ప్రకటించారు.

## వేలాల మల్లన్న స్వామి ఉత్సవాలు



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామములో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లన్న స్వామి వారి దేవాలయంలో 14/07/2024, ఆదివారం రోజు నుండి ఉత్సవ కార్యక్రమాలు మొదలుకనున్నాయి. ఆదివారం రోజు ఉదయం స్వామి వారికి గంగా స్నానము, అలాగే సోమవారం రోజున అగ్ని గుండాలు, అనంతరం పెద్దపట్నం మరియు అన్నదానము (మహాప్రసాదం కార్యక్రమములు వైభవంగా నిర్వహించబడును. స్వామి వారికి ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ప్రత్యేక వేడుకలలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. వేలాల గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు కోరారు.

# ధరణి లోపాలు, రైతుల పాలిట యమ పాశాలు..




**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:** పొలాలనను నమ్మి హలాలు దున్నే రైతులు తమ బలాన్ని మాత్రమే కాదు%ా% ప్రాణాలనూ పొలానికే అర్పిస్తున్నారు. ఇది ఒక్క ఏడాది కథ కాదు..ఎన్నో ఏళ్లుగా సాగుతున్న వ్యథ.. ఏళ్లుగా సాగునీ కొనసాగిస్తూ.. దేశానికే అన్నం పెడుతున్న రైతుకి మాత్రం కన్నీళ్లే మిగులుతున్నాయి ...

ఒక రైతుకు వరి శిక్ష.. మరో రైతు నెత్తిన పత్తి కత్తి.. ఇంకో రైతుకు నిలువెల్లా కూర గాయాలు.. మరో రైతుకు భారంలా వేరుశనగ ..ఘోరంగా ఉల్లి.. చేదుగా చెరుకు..

ఏ రైతును చూసిన కష్టమే .. సాగు నష్టమే..

అయితే కేవలం సాగు మాత్రమే కాదు ..సాగు చేసే భూమి కూడా వారి పాలిట మృత్యుపాశంగా మారుతుంది...

విత్తు దశ నుంచే చిత్తు చిత్తవుతున్న రైతన్న.. ఆ విత్తే భూమి తనదైన సరే ..హక్కులు సాధించాలంటే ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది ..ఈ పోరాటంలో తన భూమిపై తనకే హక్కుని కోల్పోతూ చివరికి తన ప్రాణాన్నే విడుస్తునాడు ..

తాజాగా రాష్ట్రంలో జరుగుతున్నా రైతన్నల ఆత్మహత్యలు చూస్తుంటే మనిషన్న వారికి ..మనసున్న వారికి కన్నీళ్లు రాక మానవు ..

ఏళ్లుగా తాను పండిస్తున్న.. తనకు అండగా నిలుస్తున్న భూమి తనదై కాదని అంటుంటే పాణం పోతుంది రైతన్నకు ..

హలం పట్టి పొలం దున్ని నాటు వేసే నాటి నుంచి పంట ఇంటికి వచ్చి అమ్మేవరకు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నరైతుకి .భూ సమస్యలు మరింత భారంగా మారుతున్నాయి ..సకల భూ సమస్యలకు సర్వరోగ నివారిణిగా గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ సమస్యల కేంద్రంగా మారింది. రైతన్నల సావులకి కారణం అవుతుంది.. భూముల తగాదాలతో కొందరు జైళ్ల పాలవుతుంటే కొందరు ఏకంగా ప్రాణాలే విడుస్తున్నారు..

ధరణి పోర్టల్ ఎంతోమంది రైతులకు ప్రయోజనకరంగా ఉన్నప్పటికి.. కొంతమంది రైతుల పాలిట శాపంగా మారింది...22 లక్షల మంది రైతులు దీని బాధితులుగా ఉన్నారంటే పరిస్థితి ఏంటో అర్థం అవుతుంది ...

ధరణి లోపాలు .. శాపాలుగా మారి రైతుల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి.. రైతులు తమ కన్నతల్లిలా భావించే భూమిని, తమ ప్రాణంగా ప్రేమించే భూమిని, తమకు తెలియకుండానే కోల్పోతున్నారు... ధరణి లో ఉన్న సాంకేతిక లోపం కారణంగా ఎందరో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .. ఒక వ్యక్తి హక్కుదారుడిగా ఉన్న భూమి వేరే వ్యక్తికి పట్టా అవడం జరుగుతుంది...పట్టా పొందిన వ్యక్తులు స్వార్థానికి, అత్యాశకు పోయి, మంచితనం, నైతిక విలువలు మరచి, ఆ భూము తనదే అని కబ్జా కు పాల్పడి, పంచాయితీ పెడుతున్నారు..ఇలాంటి సందర్భంలో " దుడ్డు ఉన్న వాడిదే బర్రె "

"పట్టా ఉన్నవాడిదే భూమి " అన్నచందంగా వ్యవస్థ తయారైంది...

ఈ పంచాయితీ తేలక ..తమ పొలం తమకి దక్కుతుందో లేదో తెలియక ఎందరో రైతన్నలు బలవంతంగా ప్రాణాలు విడుస్తున్నారు...

పనే ప్రపంచంగా బ్రతికే,

ఒక సాధారణమైన రైతుకు, ఒక నిరుపేద రైతుకు, భూ సమస్య వస్తె సంవత్సరాల తరబడి, పంచాయితీల చుట్టు, పోలీసుల చుట్టు, కోర్టుల చుట్టు తిరగగలడా...తిరిగిన న్యాయం జరుగుతుందా..

మరి ఇలాంటి పరిస్థితుల్లో వారికీ దిక్కేది..

ఇక మరణమే శరణ్యమా .. అండగా నిలబడే వ్యక్తులే లేరా అంటే సమాధానమే లేదు...

చొరవ తీసుకొని క్షేత్రస్థాయిలో సమస్యను పరిష్కరించే పెద్ద మనుషులు కొన్ని సందర్భాల్లో సమస్యను పరిష్కరించాల్సింది పోయి..

వారి స్వార్థానికి సమస్యను సాగదీస్తూ, మరింత జటిలం చేస్తున్నారనడం లో ఆశ్చర్యం లేదు...

గత, ప్రస్తుత ప్రభుత్వాలు, ఎంతోమంది రైతుల ఆత్మహత్యలు జరిగిన, హత్యలు జరిగిన... చోద్యం చూస్తున్నారు తప్ప ధరణి వల్ల జరిగినా పొరపాట్లను ఇప్పటివరకు సవరించలేదు...

బాధిత రైతులకు జరిగినా నష్టన్ని కేత్ర స్థాయి లో పరిశీలించి, పరిష్కరించే, ప్రయత్నం చేయడం లేదు..

అందరూ ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, ఒక రైతు ఆత్మహత్య అతని వ్యక్తిగతమైనది కాదు..అది ఒక సామజిక నేరంగా పరిగణించాలి.. ఒక రైతన్న చావు అతని కుటుంబానికే కాదు..

దేశానికే తీరని నష్టమని గుర్తించాలి..

రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండాలి..

ధరణి సమస్యలు పరిష్కరించే అధికారం గతంలో కేవలం కలెక్టర్లకు మాత్రమే ఉండేది. అక్కడి వరకు పోలేక ..సమస్యలు పరిష్కరించలేక రైతన్నలు ఇబ్బంది పడుతున్నారు..

వేల సంఖ్యలో అప్లికేషన్లు వచ్చిన నేపథ్యంలో పరిష్కారంలో తీవ్ర జాప్యం జరిగి ..భూమి మనకు దక్కదేమో అనే భయంతో రైతన్న బెంబేలెత్తిపోతున్నాడు . అయితే ఇటీవల ఆర్డీవోలు, తహసీల్దార్లకు కూడా లాగిన్ సౌకర్యం కల్పించారు. అయినా ఇంకా ఎన్నో సమస్యలు అలానే ఉన్నాయి .. ధరణి పోర్టల్?అమల్లోకి వచ్చిన తర్వాత అనేక భూ సమస్యలు తెరపైకి వచ్చాయి.

ఖాతా, సర్వేనంబర్లు మిస్సింగ్, తప్పులు, పట్టాదారు పేర్లు, ఫొటోల్లో తప్పులు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, పట్టా, అసైన్డ్? భూములు ప్రభుత్వ భూములుగా నమోదు ఇలా ఎన్నో రకాల తప్పులు దొర్లాయి..

ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రంలో ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని ప్రస్తుత ప్రభుత్వం అంటుంది.. అవి చిన్నాభిన్నంగా కాకుండా , రైతున్నకు భరోసా ఇచ్చేలా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది ..లేకుంటే మరింత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంది ..అందుకే ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి .. ధరణి లోపాలని సవరించి ..ధరణిని నమ్ముకున్న రైతన్న ని బతికించి వారి భూమికి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి
సామజిక కార్యకర్త

# ఆర్థిక సాయం అందసిన శిరీష సత్తూర్



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
స్థానిక 124 డివిజన్ జన్మభూమి కాలనీలో నివసించే బాలస్వామి అనే పేద ముసలాయన డాబా మీద నుంచి ప్రమా దవశాత్తు కింద పడి నడుము పనిచేయని కార ణంగా కొన్ని సంవ త్సరాలుగా మంచానపడి బాధపడుతున్నా రు. విషయం తెలుసుకున్న అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ఓలమ్మ, బాలస్వామి దంపతులకు మందుల ఖర్చులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయంచేశారు. ఈ కార్య క్రమంలో రెహమాన్,మనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ గా కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన అయిత ప్రకాష్ రెడ్డిని కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం,వివర్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లద్దునూరి ఐలయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు దొంతుల శీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గొండి ఎస్సైగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



**నర్సంపేట/దుగ్గొండి, నేటిధాత్రి :**
దుగ్గొండి మండల ఎస్సైగా ఎన్ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై పరమేశ్వర్ వరంగల్ విఆర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో వంగర పిఎస్ నుంచి బదిలీపై ఎన్ వెంకటేశ్వర్లు దుగ్గొండి పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేశారు.

# అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలో కొర్రతండా గ్రామపంచాయతీకి చెందిన కొర్ర రాములు(48) అనారోగ్యంతో మరణించారు. వారి మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమాన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్య నాయక్, రాఘవపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కొర్ర హాథిరామ్ నాయక్, చిరంజీవి, పుల్యా, శంకర్, పాండు నాయక్, రెడ్యా నాయక్, రవి, డొప్ప శ్రీను, శ్రీను, లచ్చిరాం, లింగ్యా నాయక్, దాస్రు నాయక్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా గ్రామైక్య సంఘ భవనంలో ఇంటింటికి మొక్కల పంపిణీ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వన మహోత్సవం సందర్భంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేసినారు ఈ సందర్భంగా మండల వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి మొక్క నాటే కార్యక్రమం చేపట్టారని అలాగే ప్రజలు ప్రతి ఇంటిలోమొక్క నాటి పర్యావరణ నీ కాపాడా నీ ఇటువంటి మహోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగ్యస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ బాలు భరత్ గౌడ్ పరుశరాములు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పాలసీ క్యాంప్



**మహాదేవపూర్ -నేటిధాత్రి:**
ఐదు బహుళ జాతి సంస్థల సంయుక్తంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పాలసీలు అందిస్తున్న క్రమంలో పాలసీ వివరాల కొత్త పాలసీ నమోదు క్యాంపును నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజు మహదేవ్పూర్ తపాలా కార్యాలయం ముందు జి ఏ సి,పాలసీ క్యాంపును నిర్వహించడం జరిగింది. సుమారు 30 కి పైగా ఏ జి ఏ పాలసీ తీసుకోవడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ అజరుద్దీన్ అన్నారు. ప్రమాదవశాత్తు మృతి, అంగవైకల్యం, విద్యా ప్రయోజనం, కుటుంబ రవాణా, ప్రయోజనాలు శాశ్వత అంగవైకల్యం, ప్రమాదవశాత్తు వైద్యం ,ఆసుపత్రిలో చికిత్స దినాలకు, అవశేషాల స్వదేశానికి తరలింపు, శాశ్వత పాక్షిక వైకల్యం, కోమా లాంటి సందర్భాల్లో పాలసీలు ఒక వెయ్యి రూపాయల నుండి మొదలుకొని 10 లక్షల రూపాయల వరకు పాలసీలు వర్తింపబడతాయని, క్యాంప్ వద్ద సందర్శించిన ప్రజలకు అవగాహన కల్పించారు. పాలసీ చేసుకున్న 15 రోజుల సమయం పూర్తి కావడంతో భీమ వర్తింపడం జరుగుతుందని తెలిపారు, స్థానిక తపాలా అధికారి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించడం జరిగింది. క్యాంపు నిర్వహించినవారు సత్యం రాజ్ కుమార్ తోపాటు ఇతర తపాలా సిబ్బంది ఉన్నారు.

# జీ.ఎచ్.ఎం.సీ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
వర్షాకాలం నేపథ్యంలో 124 డివిజన్ పరిధిలోని శంషిగూడ ప్రభుత్వ పాఠశా లలో దోమల నివారణ భాగంగా జిహెచ్ ఎంసి ఎంటమాలాజీ సిబ్బంది దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి వి ద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏంటమలాజీ సూపర్వైజర్ డి నర సింహులు చెప్పిన విధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మన ఇంటి ఆవరణలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉన్నచో అట్టి నీరును తనిఖీ చేసి పార బోయాలని అన్నారు. అట్టి నీటిలో దోమ లు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుంది. కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాలా చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్ప త్తిని అరికట్టాలని అన్నారు. దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగా హన సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరు కావా లని, అదేవిధంగా ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంట మాలజీ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహ కరించాలని కార్పొరేటర్ తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ ఎచ్.ఎం నరసిం హులు, ప్రైమరీ స్కూల్ ఎచ్.ఎం సుంద రరావు, పాఠశాల ఉపా ధ్యాయులు,విద్యార్థులు,ఎంటమలాజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలాన్ని విరమించుకోవాలి

- ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తున్న మోడీ
- శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి
- సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 60 బొగ్గు బ్లాగులను వేలం వేలం వేయడం దారుణమని, సింగరేణి బొగ్గు బ్లాక్ లను వేలం వేయడాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు.
ఈ దీక్షలను ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నూకల చంద్రమౌళి, హాజరై దీక్షా శిబిరంలో కార్మికులకు దండాలు వేసి దీక్షలను ప్రారంభిం చారు. ఆరవ రోజు దీక్షలో సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చివరి రోజు దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని, జాతీయ సంపద అయిన బొగ్గు బ్లాక్ లను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ రామగుండం పర్యటనలో సింగరేణి ప్రైవేట్ పరం చేయనని ప్రలోభాలు పలికి మూడవసారి అధికారంలోకి రాగానే సింగరేణి బ్లాకులను వేలం వేయడం అత్యంత దారుణమని అన్నారు. కేంద్రంలో బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బొగ్గు బ్లాకులను హైదరాబాదులోని వేలానికి పెట్టాడని ఆరోపించారు. గత ప్రభుత్వాల రాజకీయ జోక్యం వల్లనే సింగరేణి సంస్థ నిర్వీర్యమైందని బి ఆర్ ఎస్ కు పట్టిన గతే బిజెపికి పడుతుందని ఇప్పటికైనా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను వేలం వేయకుండానే సింగరేణి సంస్థకు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, డి హెచ్ పి ఎస్ నాయకులు కాంతారావు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరబోయిన వెంకటేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పొన్నగంటి లావణ్య, పీకే రవికాంత్, ఎండి యాకూబ్ పాషా, ఓద్దులే సాకేత్ రెడ్డి, మాతంగి దిలీప్, చల్లూరి రక్షిత, కొమ్మెర రమేష్ చారి, మట్టి కృష్ణ సిపిఐ పట్టణ కమిటీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజురీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

- తక్షణమే సీఎం స్పందించి ఫీజులు విడుదల చెయ్యాలి
- ఎస్ఎఫ్ఐ నాయకులు బొడ్డు స్మరణ్ కుమ్మరి రాజ్ కుమార్




**భూపాలపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లడతూ గత ఆరేళ్ళ నుండి విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలోహొ సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3000 వేల కోట్లు అవసరం అవుతాయి.కానీ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకోని ఉన్నాయి. 2019 నుండి మొత్తం 8214. 57 కోట్లు రూపాయలు ఫీజుల బకాయిలు ఉన్నాయి.ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్కరూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు వెళ్ళాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫికేట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలంగాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చామని ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూతవేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ చందు ఈశ్వర్ నరేష్ స్వామి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయండి



## జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నేతలు

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కూ కట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ నాయకులు పలువురు ప్రజాప్ర తినిధులు జోనల్ కమిషనర్ ను కలిశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ను కోరారు. రోడ్లపై పడిన గుంతలను శరవేగంగా పూర్తిచేసి మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తా చెదారులతోపాటు మట్టి దిబ్బలు, ఇసుక కుప్పలను తొలగించాలని అధి కారుల దృష్టికి తీసుకువచ్చారు. ఓపెన్ నాలాలలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు చెత్తాచెదారాలను తొలగించి మలేరియా బాల్స్ వేయడంతోపాటు దోమల నివారణకు చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు. కొందరు రోడ్డు కిరువైపులా అక్రమంగా ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్వే చేసి వాటిని తొలగించి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయాలని జోనల్ కమిషనర్‌కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. రోడ్లకు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయాలని,అదేవిధంగా వీధిలైట్లు కూడా ఏర్పాటుచేయాలని జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా ప్రజా సమస్యలను పరి ష్కరించ దంలో సంబంధిత అధికారు లను సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.
ఈ సంద ర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.... తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికా రులను సమన్వయం చేస్తూ వీలైనంత తొందరలో సమస్యల పరిష్కారం కనుగొంటామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. కార్యక్రమంలో అల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని సమస్యలను పరిష్కరించే దిశగా తమతో పాటు అడుగులు వేశారని చైల్డ్ సతీష్ రెడ్డి మీడియా ప్రతిని ధులతో పేర్కొన్నారు.

# మధ్య మానేరు నిర్వాసితుల ఆశలు అడియాశలేనా?



**వేములవాడ, నేటిధాత్రి :**
రాజరాజేశ్వర జలాశయం (మధ్యమానేరు )నిర్వాసితుల సమస్యలపై నాడు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ఎంపీ హోదాల్లో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచి పోరాడారు నిర్వాసితులకు ఉపాధి కల్పించడం ఇంటి నిర్మాణానికి అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ రూ,5 04 లక్షలు చెల్లించాలని ముంపు గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకలు ఆమరణ నిరాహార దీక్షలు చేశారు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సైతం రూ5.04 లక్షలు ఇప్పిస్తామని నిర్వాసితులకు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం నిర్వాసితుల పక్షాన పోరాడిన నాయకులు మంత్రి ఎమ్మెల్యేలుగా ఉండటంతో తమకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని నిర్వాసితులు వేడుకుంటున్నారు మధ్యమనేరు జలాశయం నిర్మాణం లో సర్వం కోల్పోయిన నిర్వాసితుల ఆశలు ఆడియశాలు గానే మిగిలాయని కన్నీరు మున్నీరు అవుతున్నారు.
నిర్వాసితుల పరిహారం చెల్లింపు విషయంలో పలు హామీలు ఇచ్చిన పరిష్కారం లేకపోగా ఏళ్లుగా ఆందోళనలో కొనసాగించారు అప్పుడు మద్దతుగా నిలిచిన నాయకులే అధికారంలోకి రావడంతో సమస్యలు తీరుతాయని భావించిన నిర్వాసితుల ఆశలు ఇప్పటికీ ఆడి యాశలు గానే మిగిలాయి కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా మాన్వాడ వద్ద 27.5 టీఎంసీల సామర్థ్యం తో మధ్య మానేరు ప్రాజెక్టు నిర్మించారు దీనివల్ల బోయిన్పల్లి వేములవాడ తంగళ్ళపల్లి తోపాటు పలు గ్రామాలు ముంపునకు గురయ్యాయి సుమారు పదివేల683 కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి నిర్వాసితులకు ఇంటి నిర్మాణంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది అది నెరవేరలేదు దీంతో బాధితులు పలు విధాల ఆందోళనలు చేపట్టారు అప్పుడు వీరికి కాంగ్రెస్ నాయకులు తోడుగా పాల్గొన్నారు అని నిర్వాసితులు చెప్తున్నారు. జలాశయ నిర్మాణం లో సర్వం కోల్పోయిన నిర్వాసితులు ఆర్ అండ్ బి కాలనీకి తరలి వెళ్లారు అయితే సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని గత పాలకులు హామీ ఇచ్చిన కార్యరూపం దాల్చలేదు అర్హులైన ప్రతి కుటుంబానికి రాయితీపై పాడి గేదలు అందిస్తామని చెప్పిన నేటికీ ఇవ్వలేదు ఇప్పటికైనా ముంపు నిర్వాసితులపై వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టి సారించాలని బాధితులు వేడుకుంటున్నారు



# గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులతో సమావేశం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణపై రైతులు ఎలాంటి అపోహలు చెందొద్దని, మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి భూసేకరణపై టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. 3 మండలాల పరిధిలోని 13 గ్రామాలలోని రైతులు భూములను కోల్పోతున్నారని, భూసేకరణ విషయంలో రైతుల యొక్క సలహాలు , సూచనలు తెలుసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రాజెక్ట్ ల కోసం భూ సేకరణ చేయడం జరుగుతుందని భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల అబీష్టం మేరకు భూసేకరణ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 130.5 ఎకరాలు 35 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వస్తుందని రోడ్డు నిర్మాణం కోసం 45 మీటర్ల వెడల్పు మాత్రమే సేకరిస్తున్నామని అన్నారు. గతంలో భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఓపెన్ కాస్ట్ ల కోసం భూసేకరణ చేయడం జరిగిందనీ ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగలేదని ఆయన గుర్తు చేశారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం సమర్పించగా రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, నేషనల్ హైవే ఈ ఈ మనోహర్, మూడు మండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# స్కాలర్షిప్‌లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

## పీడీఎస్‌యూ డిమాండ్



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
తెలంగాణ విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పై తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పిడిఎస్ యూ ఇల్లందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10 యేండ్ల కాలంలో విద్యార్థులకు స్కాలర్షిప్ లు చెల్లించకుండా కాలయాపన చేసి మొండి చేయి చూపించారని ఫలితంగా విద్యార్థులు ఫీజులు చెల్లించలేక నేటికీ తమ సర్టిఫికెట్స్ ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల వద్దనే ఉన్నాయని తెలిపారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని ఇప్పటివరకు తెలంగాణా విద్యార్థులకు సుమారు 7 వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా దృష్టి సారించకపోవడంతో విద్యార్థులు తీవ్ర మనోవిధానం గురి కావాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఫీజులు చెల్లించలేని విద్యార్థులు పై చదువులకు వెళ్లలేకపోయారని, విద్యాసంస్థలు నడిపించలేక కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యాసంస్థలను మూసివేశారని, మరికొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు కొత్త గురుకులాలకు అద్దె భవనాలుగా ప్రభుత్వానికి అప్పజెప్పిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ఏది ఏమైనా ప్రభుత్వం స్కాలర్షిప్‌లపై ఒక స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రభుత్వానికి, ప్రవేటు విద్యాసంస్థల యాజమాన్యాల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని తక్షణమే స్కాలర్షిప్స్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ గుండాల మండల నాయకులు వినయ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు



**వేములవాడ (రూరల్), నేటిధాత్రి :**
వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ మరియు ఎదురుగట్ల గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లు మండవ సమీపంలో ఈత మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని ఈత మొక్కల యొక్క ప్రాముఖ్యత గురించి ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులకు వివరించారు ఇట్టి కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుంచి అమ్మ మాట - అంగన్వాడీ బాట



మానకొండూర్, (కరీంనగర్) నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 'అమ్మ మాట- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు తెలుస్తుంది. తెలంగాణలో రెండున్నరేళ్లు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం కొత్తగా ప్రీప్రైమరీ సిలబస్‌ను సిద్ధం చేసింది. చిన్నారుల్ని గుర్తించి ఈ ప్రీప్రైమరీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఈ నెల 15 నుంచి 20 వరకు అమ్మ మాట- అంగన్వాడీ బాట పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. ఈ కార్యక్రమం చివరిరోజున సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నారు.

## చెల్లెలి మృతదేహాన్ని 5 కి.మీ. భుజంపై మోసు కెళ్లిన అన్నలు



హైదరాబాద్, నేటిధాత్రి :
ఉత్తరప్రదేశ్ లోని లఖీం పూర్ ఖేరీ జిల్లాలో గుండెల్ని పిండేసే సంఘటన చోటుచేసుకుంది. టైఫాయిడ్ బారిన పడిన ఓ టీనేజీ బాలిక మెరుగైన వైద్యం అందక కన్నుమూయడంతో ఆమె మృతదేహాన్ని ఇద్దరు సోద రులు భుజంపై మోసుకుంటూ ఏకంగా 5 కిలోమీటర్లు నడిచిన ఉదంతం తాజాగా వెలుగు లోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అయింది. లఖీంపూర్ ఖేరీ జిల్లాలోని పాలియాలో శివానీ అనే బాలిక తన ఇద్దరు సోదరులతో కలిసి నివసిస్తూ 12వ తరగతి చదువుతోంది. రెండు రోజుల కిందట శివానీ టైఫాయిడ్ బారినపడింది. ఆమెను సోదరులు స్థానిక వైద్యుడికి చూపించగా మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆస్పత్రికి తరలించాలని సూచించారు. కానీ కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా పాలియాలోని రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. శారదా నది ఉప్పొంగడంతో జిల్లా కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి. వాహన రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈలోగా ఆమె పరిస్థితి విషమించింది. ఆసుపత్రికి తీసుకెళ్తుండగానే దారిలో మరణించింది. దీంతో ఇక చేసేదిలేక సోదరులు విలపి స్తూనే ఆమె మృతదేహన్ని 5 కిలోమీటర్లమేర భూజాన మోసుకుంటూ తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఓ వ్యక్తి తీశాడు. ఆ వీడియోలో రైలు పట్టాల పక్క నుంచి సోదరి మృతదేహాన్ని అన్నలిద్దరూ తీసుకెళ్లడం కనిపించింది.

## విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన ఆవోపా

వనపర్తి నేటిధాత్రి:
వనపర్తి పట్టణంలో గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవోపా అధ్యరంలో ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశామని పట్టణ అవోపా అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు . దాదాపు పది సంవత్సరాల నుండి అవోపా అధ్యర్యం లో మెరిట్ వచ్చిన విద్యార్థులకు స్కాలర్షిప్ ట్లు మెమెంటోలు విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో అవోపా సభ్యులు వెంకట రమణ కటకం శ్రీధర్ లగిశెట్టి శ్రీనివా



సులు వాసు ఉప్పల భాస్కర్ దోమశివ పరమేష్ సురేష్ బాబు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు వనపర్తి పట్టణ అవోపాకు కృతజ్ఞతలు తెలిపారు

## హత్య కేసును నిందితునికి జీవిత ఖైదీ విధించిన కోర్టు

తంగళ్లపల్లి, నేటిధాత్రి :
తంగళ్ళపల్లి మండలం రాళ్ల పేట గ్రామానికి చెందినగిసా రాములు హత్యకు గురయ్యారు పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హత్యకు సంబంధించిన పూర్వపరాలు వెల్లడించారు ఆయన మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన తన మరిది అయిన నవీన్ మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి ఈ క్రమంలో 2020 సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన స్వప్న మరియు నవీన్ మధ్య గొడవ జరగగా స్వప్న తండ్రి గొడవను ఆపే ప్రయత్నం చేయగా కోపానికి గురైన నవీన్ రాములు తలపై పారతో కొట్టగా తీవ్రంగా గాయపడిన రాములుని వెంటనే ఆసుపత్రికి తరలించగా మర్నాడు చికిత్స పొందుతూ మరణించారు ఈ ఘటనపై తంగళ్ళపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని నవీన్ ని రిమాండ్కు తరలించారు అప్పటి సీఐ సర్కిల్ కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేశారు ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన నర్సింగరావు కోర్టు మానిటర్ గ్ ఎస్సై రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ నరేందర్ నవీన్ కోర్టులో 13 మంది సాక్షులను ప్రవేశపెట్టగా పూర్వ పరాలు పరిశీలించిన న్యాయమూర్తి



నేరం రుజువు కావడంతో నిందితుడికి 2000 రూపాయల జరిమానా తో పాటు జీవిత ఖైదు విధిస్తున్నట్లు తీర్పునిచ్చినట్లు వారు తెలిపారు.

## శ్రీరాంపూర్ జీ యం సంజీవ్ రెడ్డిని కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ప్రతినిధులు

నస్పూర్ (మంచిర్యాల), నేటిదాత్రి :
మంచిర్యాల జిల్లాలో నేషనల్ హ్యూమన్ రైట్స్%ౚ% జస్టిస్ మూవెంట్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ లోని సింగరేణి జిఎం సంజీవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది నస్పూర్ మరియు ఆర్కే సిక్స్ నీటి సమస్యల కోసం అదే విధంగా గతంలో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గుత్తదార్ పల్లి విలేజ్ ఆర్%ౚ% ఆర్ ప్యాకేజ్ రాని వాళ్ళ కోసం జిఎం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. జి.ఎం కూడా సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని



హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ%ౚ% మంచిర్యాల డిస్టిక్ ప్రెసిడెంట్ రేగుంట ప్రవీణ్ కుమార్ మహిళా జిల్లా అధ్యక్షురాలు సరోజ జనరల్ సెక్రెటరీ బత్తిని కృష్ణ లీగల్ సెల్ అడ్వకేట్ పెసర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మరియు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : రూరల్ సీఐ

నస్పూర్, నేటిధాత్రి :
నస్పూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు మత్తు పదార్థాలకు పిల్లలు అలవాటు కాకుండా పిల్లలని నిత్యం గమనిస్తూ ఉండాలి మొబైల్ ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నారు ఎవరెవరితో చాటింగ్ చేస్తున్నారో గమనించాలని అంతే కాకుండా పిల్లలకి తమయొక్క యు పి ఐ ఐడీ నంబర్లు చెప్పొదని సూచించారు మైనరు బాలురకు బైకులు ఇవ్వొద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయొద్దు అని తల్లిదండ్రులకు సూచించారు అదే విదంగా నస్పూర్ ఎస్ఐ సుగుణకర్ మాట్లాడుతూ ప్రతి వాడ కూడలిలో తప్పకుండా సిసి కెమెరాలు ఉండేలా అందరూ భాగస్వాములుఐ ఉండేలా చూడాలని కోరారు మీకు ఏదైనా సహాయం కలిసి వస్తే మునిసిపాలిటీ తో చర్చించి



సమకూరుస్తామని మాట ఇచ్చారు యువత చెడు దారులల్లో పోకుండా మత్తు కు అలవాటు పడకుండా క్రీడల్లో చదువుల్లో రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆకుల అశోక్ కుమార్ సి ఐ సుగుణకర్ ఎస్ ఐ రెండవ ఎస్ ఐ జితేందర్ ఏ ఎస్ ఐ కు ఇజాజ్ రాజేందర్ కానిస్టేబుళు తిరుపతి ఈర్షద్ చంద్రశేఖర్ పొలుగొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉండి లెక్కింపు

ఇల్లందకుంట, నేటిధాత్రి :
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మరియు గ్రామం నందుగల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమునందు తేది:12. 07.2024 శుక్రవారం రోజున "హుండీ లెక్కింపు" నిర్వహించినందున వివరాలను తమ దిన పత్రికల యందు ప్రచురించమని కోరుట గురించి.పై విషయమును పురస్కరించుకుని తమరికి మనవిచేయునది ఏమనగా! సదరు దేవస్థానమునందు తేది:12.07.2024 శుక్రవారం రోజున ఉ ?గం?09-00లకు "హుండీ లెక్కింపు" జరిగినది. కాగా, హుండి లెక్కింపు ద్వారా తేది: 03/05/2024 నుండి అనగా 70 రోజులకు గాను రూ.ఎ7,23, 433/-లు ఆదాయం వచ్చినది. సదరు "హుండీ లెక్కింపు" శ్రీ పి సత్యనారాయణ, పరిశీలకులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కరీంనగర్



డివిజన్ వారి పర్యవేక్షణలో మరియు కె సుధాకర్, కార్యనిర్వహణా ధికారి వారి ఆధ్వర్యంలో జరిగినది. సదరు హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు మరియు సిబ్బంది, మడిపల్లి వాలంటీర్లు, శ్రీ రాజరాజేశ్వరి సేవ సమితి సభ్యులు జమ్మికుంట వారు పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము: కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలియజేయడం జరిగింది.

## కొత్తకోటలో వికలాంగులను అరెస్టు చేసిన పోలీసులు

వనపర్తి, నేటిధాత్రి :
వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో వనపర్తిలో మంత్రుల రైతు భరోసా పర్యటన నేపథ్యంలో అడ్డుకుంటారని ముందస్తు చర్యగా కొత్తకోట పోలీసులు వికలాంగులు సిఐటియు బొబ్బిలి నిక్సన్ ఆర్యవైశ్య దు భీమ ప్రభాకర్ శెట్టిని అరెస్టు చేశారని వి హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య తెలిపారు. ఈ మేరకు వారిని సొంత పూచికత్తుపై విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు. వికలాంగులను అరెస్టు చేసినంత మాత్రాన భయప డమని వికలాంగుల హక్కుల కొరకు ప్రభుత్వంతో పోరాడుతా మని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసరా వికలాంగుల పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చారని ఇంతవ




రకు పెంచలేదని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో వికలాంగుల ఐక్యతతో గ్రామాలలో మంత్రుల పర్యటన ఎమ్మెల్యేల పర్యటనను అడ్డుకుంటామని ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఆక్రమించిన ప్రభుత్వ భూధాన్, అసైన్డ్ భూములను అప్పగించాలి

### చట్టాలను తుంగలో తొక్కిన కొమ్మూరి ప్రతాపరెడ్డిని జిల్లా అధ్యక్ష పదవి నుండి తొలగించాలి



చేర్యాల, నేటిధాత్రి :
మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి భూ ఆక్రమణలపై చేర్యాల అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ(ఎం), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ,తెలుగుదేశం, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టి ఎం ఆర్ పి ఎస్) మిత్రపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐఎం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలుగుదేశం, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రభుత్వ చట్టాలను తుంగలో తొక్కి తన అధికార ధనబలంతో ప్రభుత్వ అధికారులను లోబర్చుకొని చేర్యాల ప్రాంతంలో చేర్యాల టౌన్, ముస్త్యాల, లద్నూరు, బంజార గ్రామాలలో 30 ఎకరాల 21 గుంటల విస్తీర్ణం గల ప్రభుత్వ భూదాన్, అసైన్డ్ మిగులు భూములను పేదల నుండి లాక్కొని ధన బలంతో ,అధికార బలంతో ఈ ప్రాంత ప్రభుత్వ రెవెన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులను లోబర్చుకొని తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకుని ఏదేచ్ఛగా భూమిని అనుభవిస్తున్నాడని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య దీనిని ఖండిస్తున్నామని ప్రజలు మేధావులు కొమ్మూరు ప్రతాపరెడ్డి చేస్తున్న భూ అక్రమ లను ఎండగట్టాలని, పేదలకు దక్కాల్సిన భూములను ఆక్రమించి అనుభవిస్తున్న ఇతనికి ప్రభుత్వ భూదాన్, అసైన్డ్ చట్టాల గురించి అవగాహన ఉండి కూడా పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతున్న చందంలా వ్యవహరిస్తూ చట్టాలను అతిక్రమించి భూములను కబ్జా చేసి రికార్డు చేయించుకొని భూమిని అనుభవిస్తున్న కొమ్మూరి ప్రతాపరెడ్డినీ అధికార కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని పదవి నుండి వెంటనే తొలగించాలని, చేర్యాల శివారు1030 సర్వే నంబర్ లో ఏడెకరాల ఒక గుంట విస్తీర్ణం, భూదాన్ భూమి చేర్యాల బిడి కాలనీకి అతి సమీపంలో గల దానిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని చేర్యాల పట్టణంలోని ఇళ్ల స్థలాలు లేని కుటుంబాలకు పంపిణీ చేయాలని, 984,985,997 సర్వే నంబర్లలో నిబంధన ల కు వ్యతిరేకంగా వెంచర్ చేసి మున్సిపాలిటీకి ప్రజల అవసరాలకు వదిలి పెట్టాల్సిన రెండెకరాల భూమిని ఇవ్వకుండా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడని ఈ భూమిని క్రయవిక్రయాలు జరపకుండా చేర్యాల మునిసిపాలిటీకి అప్పగించాలని అఖిలపక్షంగా డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పోరాటాన్ని ఉదృతం చేస్తామని ఈ భూముల్లో జెండాలు పాతి పేద ప్రజలతో గుడిసెలు వేయిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, సిపిఎం టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, ముస్త్యాల ప్రభాకర్,రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఇప్పకాయల శోభ, రాళ్ల బండి చందు, ఎర్ర బోస్ అశోక్, మెరుగోజు ప్రవీణ్, బొంగోని భాస్కర్, నక్క బాలరాజు, టి ఎమ్మార్పీఎస్ నాయకులు భూమిగారి నర్సింలు, భూమిగారి కిషోర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, రేపాక కుమార్, పొనుగోటి శ్రీనివాస్, రెడ్డి, తాడూరి నర్సింలు, గుండ్ర రవీందర్, గర్నపెల్లి చంద్రం, కృష్ణమూర్తి, బ్రహ్మయ్య,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బెంగళూరు రోడ్డు ప్రమాదంలో 9మంది మృతి

బెంగళూరు, నేటిధాత్రి :
బెంగళూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కోలార్ సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున పెను ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సును లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 9 మంది అక్కడికక్కడే మరణించగా..మరో 15 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ బస్సు ప్రయాణికులతో బెంగళూరు నుంచి తిరుపతికి వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఈ సంఘటనపై మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది...



## జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు

గణపురం, నేటిధాత్రి :
గణపురం మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా గణపురం మండలంలో జాతీయ ఉపాధి హామీ సామాజిక తనిఖీ పూర్తి కావడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడానికి గణపురం మండలం కింద 17 గ్రామాలు ఉండగా ఒక్కొక్క గ్రామానికి తేదీలు ఖరారు చేసి ఆ తేదీలలో జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన విషయాలను గ్రామ ప్రజల ముందు సామాజిక తనిఖీ వారు వివరించడం జరుగుతుంది ఈ ఉపాధి హామీ పనికి సంబంధించిన ఉపాధి కూలీలు మండల గ్రామాల ప్రజలు గ్రామ సభలకు హాజరై వారికి సంబంధించిన ఉపాధి హామీ డబ్బుల విషయం ఉపాధి హామీలు జరిగిన అవకతవకలు గాని ఉపాధి హామీ ద్వారా ప్రజలకు కావలసిన ఉపాధి కానీ ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది కావున గ్రామ ప్రజలు ఆయా గ్రామాల తేదీలలో గ్రామసభలకు హాజరై సామాజిక తనిఖీలు వారు చెప్పే విషయాలపై గమనించి అవకతవకలు జరిగినచో వాటిని ఆ సమావేశంలో సలహాలు ఇవ్వగలరు ఈ సమావేశంలోని గ్రామాల తేదీలు లక్ష్మారెడ్డి పల్లి కొండాపూర్ గొల్లపల్లె వెంకటేశ్వర్ల పల్లి బుర్రకాయల గూడెం సీతారాంపురం అప్పయ్య పల్లె ఈ గ్రామాలలో 13వ తేదీన బసవరాజ్ పల్లి కర్కపల్లి గణపురం పరుశురాం పల్లె గాంధీనగర్ నగరం పల్లె ధర్మారావుపేట్ ఈ గ్రామాల్లో 14వ తేదీన చెల్పూర్ బుద్ధారం మైలారం 15వ తేదీన గ్రామసభలు నిర్వహించబడునని గణపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 16వ తారీఖున మండల ఓపెన్ ఫోరం జరుగునని ఎంపీడీవో ఎల్ భాస్కర్ సూచించారు.

## త్వరలో హైదరాబాద్‌లో భారీ ప్లాజా బిల్డింగ్

హైదరాబాద్, నేటిధాత్రి :
హైదరాబాద్ రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపం లో భారీ ప్లాజా నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర పరిశ్రమలు మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ఆధ్వర్యంలో టి స్క్వేర్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. ఈమేరకు టీజీఐఐసీ టెండర్లు ఆహ్వానించింది. మధ్య, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబా టులో ఉండటంతో పాటు, స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించేలా టి స్క్వేర్ నిర్మాణం ఉండాలని నిర్ణయించారు. రోజువారి పనులతో క్షణం తీరిక లేకుండా ఉండే వారికి టి స్క్వేర్‌లో జరిగే ఈవెంట్ల తో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని భావిస్తు న్నారు. టీస్క్వేర్ నగరంలో ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది. ఇప్పటివరకూ పలువురి సెలబ్రిటీల బర్త్ డేలు,



మూవీ అప్డేట్స్‌ను టైమ్ స్క్వేర్‌లో ప్రదర్శించే వాళ్లు. ఇప్పుడు హైదరాబా దులో నిర్మించబోతున్నారు..

## పుట్ట మధు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### యూత్ కాంగ్రెస్ కాటారం మండలం అధ్యక్షులు చీమల సందీప్

కాటారం, నేటిధాత్రి :
మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు మీద చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని యూత్ కాంగ్రెస్ కాటారం మండలం అధ్యక్షులు చీమల సందీప్ డిమాండ్ చేశారు. పుట్ట మధు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన మొదటి ఎన్నికల్లో పెద బిడ్డను పెంకుటింట్లో అంబలి తాగి అటుకులు తిని పెరిగిన అని చెప్పి మంథని నియోజకవర్గ ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచారు ఎన్నికల్లో గెలిచిన క్షణం నుండి పుట్ట మధు అక్రమ ఆస్తులు సంపాదించడం మొదలు పెట్టాడు తన కుటుంబ సభ్యులు ప్రత్యక్ష రాజకీయాలలో ఉండి మంథని నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవారు అడ్డొచ్చిన వారిని నిర్దక్షణంగా నడి రోడ్డు మీద హతం మార్చారు మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వం ఏర్పడిన కేవలం కొన్ని నెలలోనే మంథని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు ఈ క్రమం లో మంత్రి శ్రీధర్ బాబు జనంలో పెరుగుతున్న ప్రజా ఆదరణ తట్టుకోలేక పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు మీద అసత్య ఆరోపణలు చేస్తున్నాడు ఏ పార్టీ పదవి లేకున్నా ప్రజా సమస్యలను తీర్చేందుకు శ్రీను బాబు నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో నిత్యం పర్యటిస్తున్నారు అందువలన నక్సల్ ప్రభావిత ప్రాంతం కాబట్టి ఎవరికి ఎలాంటి అపాయం జరగకూడదని పోలీస్ అధికారులు ముందు జాగ్రత్త తో దూరంగా ఉండి బందోబస్తు ఏర్పాటు చేశారు నిత్యం ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు మీద అసత్య ఆరోపణలు చేసి రాజకీయంగా ఎదగలనుకుంటున్నాడు ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు 10



తరాలకి సరిపడ అక్రమ ఆస్తుల్ని సంపాదించుకొని మంథని నియోజకవర్గాన్ని రౌడీ రాజ్యంగా మార్చాడు మంథని ప్రజలు సత్య అసత్యాన్ని గ్రహించి మళ్ళీ 2 పర్యాయాలు శ్రీధర్ బాబుని గెలిపించారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు మీద శ్రీను బాబు మీద బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని యూత్ కాంగ్రెస్ కాటారం మండలం అధ్యక్షులు చీమల సుదీప్ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్‌లో మళ్లీ తుపాకుల మోత



హైదరాబాద్, నేటిధాత్రి :
హైదరాబాద్ నగరంలో తుపాకుల మోత మళ్లీ కలకలం రేపాయి. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి ఈ కాల్పు ల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దుండగులు పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోతుండగా పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తుంది ఈ ఘటనలో ఒకరికి గాయాలైనట్లు పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలో నిన్న రాత్రి నాంపల్లి రైల్వేస్టేషన్ దగ్గర ఓ వ్యక్తిపై పోలీసులు కాల్పులు జరిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు అతన్ని ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా పోలీ సులపై గొడ్డలితో దాడికి యత్నించారు. ఆ తర్వాత పారిపోయేందుకు ప్రయ త్నించగా..వారిపై పోలీ సులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఉస్మానికి ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారంతా దోపిడీ దొంగలుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ అగ్నివీర్‌లకు 10 శాతం రిజర్వేషన్

### ప్రకటించిన కేంద్ర సర్కార్



న్యూఢిల్లీ, నేటిధాత్రి :
అగ్ని వీర్ సైన్యంలో పని చేసిన మాజీ అగ్నివీర్ సైనికులకు కేంద్ర పారమిలి టరీ బలగాల్లో రిజర్వేషన్లు కల్పించనున్నట్లు %జ×ూఖీ, దీూఖీ% ప్రకటించాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టే బుల్ నియామకాల్లో 10శా తం మాజీ అగ్నివీరులకు రిజర్వ్ చేస్తున్నట్లు పేర్కొ న్నాయి. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఎపిఎఫ్) రిక్రూట్‌మెంట్‌లో మాజీ అగ్నిమాపక సిబ్బందికి 10 శాతం రిజర్వేషన్లను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్నివీర పథకంపై గత కొన్నే ళ్లుగా చర్చ నడుస్తోంది. ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీలో అగ్నివీరుల భవితవ్యంపై తలెత్తుతున్న ప్రశ్నలకు స్వస్తి పలికేందుకే మోదీ ప్రభుత్వం ఈ చర్య తీసు కున్నట్లు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య 'అగ్నివీర్' పథకం కింద 4 సంవత్సరాలు దేశా నికి సేవ చేసిన యువతకు ప్రయోజనం చేకూరుస్తుంది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (%జ×ూఖీ%), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్,%దీూఖీ%, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్,%జ×ూఖీ%, ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (%×ుదీూ%) సహా అన్ని కేంద్ర బలగాలలో ఈ రిజర్వేషన్ వర్తిస్తుంది.

# మత్తు పదార్థాల నియంత్రణ కోసం అవగాహన సదస్సు



▶▶ జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**

గంజాయి నుండి యువతను కాపాడుకుందాం అని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీస్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని కళాశాలల మరియు పోలీసు అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ కోసం అవగాహన సదస్సు నిర్వహించిన మహబూబ్ నగర్ జిల్లా జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్. మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందామని అధికారులకు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లాలో పోలీసు అధికారులు మరియు విద్యా సంస్థల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని. యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని. ఇలాంటి యువత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని. అలాగే ప్రతి కాలేజీ లలో యాంటి డ్రగ్ కమిటీలను నియమించాలని, అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణా కు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు



పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలని. మనమందరం సమన్వంతో పనిచేస్తూ భవిష్యత్తులో మహబూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మారుద్దామని ఎస్పీ అధికారులకు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు అమ్మకాల సమాచారాన్ని ఇవాలనుకునే వారు జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కి గానీ మరియు డ్రగ్‌ఫ్రీంబ్నర్ .పోలీస్ ఏజిమెయిల్ .కం కి సమాచారం ఇవ్వగలరు చెప్పారు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ జి.వి.రమణా రెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్ , ఇన్స్పెక్టర్ మరియు గవర్నమెంట్ మరియు ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్స్ మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేసిన ఆటో ఓనర్స్ డ్రైవర్స్



**మంచిర్యాల, నేటిధాత్రి:**

మంచిర్యాల జిల్లా ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెల్ల విక్రమ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కట్టా రాము కుమార్ మాట్లాడుతూ,ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు సౌకర్యార్థక ంగా ఉన్నప్పటికీ ఆటో కార్మికులు కిరాయిలు లేక కుటుంబ పోషణ భారమై ఆటో ఫైనాన్స్ లు, ఇల్లు అద్దె, కరెంట్ బిల్లులు, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక నిత్యావసర సరుకులు కొనలేక, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా ఆటో కార్మికులు బలవన్మరణం చేసుకోవడం జరిగింది.ఆటో కార్మికులు రెక్కడితే గాని డొక్కాడని దయనియమైన పరిస్థితి ల్లో ఆటో కార్మిక సోదరులున్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 న జరగనున్న అసెంబ్లీ సమావేశం లో ఆటో కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని, అందులో భాగంగా ఆటో డ్రైవర్ కు 12,000 వేల రూపాయలు ప్రతి నెల జీవన భృతి కల్పించాలి, 50 సంవత్సరాల పై బడిన ఆటో కార్మికునికి ప్రభుత్వం పరంగా పెన్షన్ కల్పించాలి, ఆటో కార్మికుడు ఏ కారణం చేతనైన చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలి, ఆటో వాహనానికి ప్రతి సంవత్సరం ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలి, ఆటో ఫైనాన్స్ అధికా వడ్డీలను వెంటనే ప్రభుత్వం అరికట్టాలి, ప్రభుత్వం ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని తెలిపారు. ఈ కారిక్రమంలో మంచిర్యాల జిల్లా ఆటో డ్రైవర్స్ %డ% ఓనర్స్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెల్ల విక్రమ్, జేఏసీ ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా రాముకుమార్, మంచిర్యాల పట్టణ తాత్కాలిక కమిటీ అధ్యక్షులు కలవేణి శేఖర్, నస్పూర్ కాలనీ అధ్యక్షులు పులి రాజేందర్ గౌడ్, సీసీసీ అధ్యక్షులు ఆవుల సుధాకర్, రైల్వే స్టేషన్ అధ్యక్షులు, పగడాల రాజేష్,కాలేజ్ రోడ్ అధ్యక్షులు ఎండి. షేఫీ,తిలక్ నగర్ అధ్యక్షులు బోరే వెంకటేష్, మార్కెట్ అధ్యక్షులు కలవల అంజన్న, ఎం సి హెచ్ అధ్యక్షులు డి .రమేష్, జై. సాయి అడ్డా అధ్యక్షులు తగరం శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వచ్చినటువంటి ఆటో కార్మికులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ప్రభుత్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు

**చిట్యాల, నేటిధాత్రి:**

చిట్యాల మండలం నైన్ పాక ఉన్నత పాఠశాల లో పనిచేసి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్తున్న గురువు లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికా రని లినైన్ పాక పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు ఊర్మిళ తెలిపారు. నైన్ పాక ఉన్నత పాఠశాలలో పనిచేసిన ఆలెటి సాంబయ్య మ్యాథ్స్ , క్యాతమ్ శ్రీధర్ మ్యాథ్స్, మోత్కూరి లావణ్య సోషల్, వెంగళ శ్రీధర్ తెలుగు , సిరిపురం సతీష్ హిందీ , నూకల లింగయ్య ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉ పాధ్యాయులు వృత్తిరీత్యా వేరే పాఠశాలకు బదిలీ కావడం జరిగింది. వీరిని ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది ఈ సందర్భంగా



విద్యార్థులతో పాఠశాలకున్న తమ అనుభవాన్ని ఉపాధ్యాయులు పంచుకోవడం జరిగింది. అదేవిధంగా కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత ,స్వాతి, విజయశాంతి, పల్లవి, ప్రవీణ్ కుమార్, సుజాత,రమేష్, రాజయ్య,రఘు,శుభాషిణి, ఓదెలు, సి ఆర్ పి తిరుపతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడికి గాయాలు

**కొత్తగూడ, నేటిధాత్రి:**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం వెలుబెల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి వెంకన్న చిన్న కుమారుడు కొంపెల్లి లింగన్న అనే యువకుడు వ్యవసాయ ట్రాన్సపార్మర్ ఫీజులు సరి చేద్దామని ట్రాన్సపార్మర్ బంద్ చేసి స్థంభం ఎక్కడం తో ఆకస్మాతుగా విద్యుత్ షాక్ కు గురయ్యాడు గమనించిన స్థానిక రైతులు కాపాడి వైద్యం నిమిత్తం 108 కు సమాచారం ఇచ్చి నర్సంపేట ఆసుపత్రి కి తరలించారు



# మేం భూములు ఇవ్వం



**చిట్యాల, నేటిధాత్రి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామ రైతులు శుక్రవారం రోజున భూపాలపల్లి లో జరిగిన గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం సమావేశం హాజరైనారు. ఇందులో వివిధ గ్రామాల రైతులు భారీ సంఖ్య లో పాల్గొని మేము హైవే కోసం భూమి ఇవ్వొదల్చుకోలేదు.తరతరాల నుండి వస్తున్నా భూమి పోతే మేమేట్ల బతకాలి మాకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఏ మాత్రం సరిపోదు. ఈ రోడ్డు ను గ్రీన్ హైవే నుండి బ్రౌన్ ఫీల్డ్ హైవే మార్చాలి. పరిహారం ఒక ఎకరా 10 కోట్లు లేదా టోల్ ఫీజ్ లో 70% ఇవ్వాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబుపేట గ్రీన్ హైవే లో భూములు కోల్పోయిన రైతులు పాల్గొన్నారు.

# కొత్తగూడ ప్రజాదర్బార్ లో పోలీస్ సేవలు భేష్

▶▶ విధులలో భాగంగా పసిపాపను లాలిస్తూ తల్లికి బాసటగా నిలిచినా మహిళా కానిస్టేబుల్

▶▶ నడవలేని వికలాంగురాలికి సైతం నడిపించిన మహిళా పోలీసులు

**కొత్తగూడ, నేటిధాత్రి:**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులతో కలసి మంత్రి సీతక్క గారు ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజల సమస్యల వినతులు స్వీకరిస్తున్న క్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఒక మహిళా తన సమస్యను విన్నవించు క్రమంలో తన పాపను మహిళా కానిస్టేబుల్ సుమలత ఎత్తుకొని లాలిస్తున్న తల్లికి బాసటగా నిలిచింది. తల్లి సానుకూలంగా తన సమస్యను ప్రజాదర్బార్ లో విన్నవించికుంది. అనంతరం అక్కడే విధులు నిర్వహిస్తున్న సుమలత తో పాటు సౌభాగ్య మహిళా కానిస్టేబుల్స్ నడవలేని స్టితిలో ఉన్న వికలాంగురాలిని సైతం తామే రెండు



కాళ్ళు గా మారి వినతి సమర్పించదానికి ప్రజా ధర్బార్ వైపు తీసుకెళ్లడం జరిగింది. ప్రజాధర్బార్ లో కోసం వచ్చినవారంత మరియు అధికారులు ఈ సంఘటన చూసి .శబాష్ మహబూబాబాద్ పోలీస్ అని మహిళా కానిస్టేబుల్స్ సుమలత, సౌభాగ్యలను అభినందనలతో ముచ్చెతారు.

# కమాన్పూర్ మాజీ జెడ్పీటీసి పుట్ట మధుకు సవాల్ విసిరిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

**ముత్తారం, నేటిధాత్రి:**

ముత్తారం మండల కేంద్రం విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం మాట్లాడుతూ హత్యలు అరాచకాలకు అక్రమ వసూళ్లకు కేరాఫ్ అడ్రస్ గా పుట్ట మధుకర్ నిలిచిపోయాడు అన్నారు. నీ యొక్క శిష్యుడు రాజిరెడ్డి ఎలక్షన్ కార్యక్రమంలో భాగంగా ఓడేడ్ గ్రామానికి సర్పంచ్ అయినా సిరికొండ బక్కారావు అతని సతీమణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారంలో భాగంగా తరలి వెళుతుంటే రాజిరెడ్డి తన అనుచరులు మూకుమ్మడిగా దాడి చేసి హత్య చేయడానికి రాడ్లతో భార్యాభర్తలను చంపించే ప్రయత్నం చేసింది నువ్వు కాదా. పదేపదే దివంగత శ్రీపాద రావు గురించి మాట్లాడుతున్నవ్ ఒకటే చెబుతున్నా నీవు పురుగుల వడిపోతావ్ శ్రీపాద రావు 15 సంవత్సరాలు శ్రీధర్ బాబు 25 సంవత్సరాలు మంథని నియోజకవర్గ ప్రజలు దీవించడం వల్ల 8 పర్యాయాలు శ్రీపాద రావు కుటుంబాన్ని ప్రజలు ఎన్నుకున్నారు ప్రజల తీర్పును గౌరవించి శ్రీపాద రావు కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉ



ంటున్నారు గట్టు నాగమణి వామన్ రావు దంపతులను కోడి పిల్లను కోసినట్లు నడిరోడ్డుపై హత్య చేసింది నీ అనుచరులు కాదా.? ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రి నియోజక వర్గానికి రానున్న రోజుల్లో భారీగా నిధుల వరద తెప్పించి మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో చూపించబోతున్నారు నీకు ఇక నూకలు చెల్లిబోయినయి ఖబర్దార్ మా నాయకుల పైన ఎలాంటి వ్యక్తిగత ఆరోపణలు చేసిన ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతారు..మంథని క్యాంపు కార్యాలయంలో దాసరి శివకుమార్ ని శ్రీధర్ బాబు దాచి పెట్టినాడు అని అబద్ధాల మాటలు మాట్లాడుతున్నావు నీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా లేదా సనాతన హిందూ ధర్మం ప్రకారం నేను సవాలు విసురుతున్న ఏదైన దైవ సన్నిధిలో ప్రమానానికైనా మేము సిద్ధం నువ్వు సిద్ధమా అని చొప్పరి సదానందం సవాల్ విసిరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గాదం శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనము సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆల్గo సంపత్,జక్కుల రమేష్,కోల విజయ్,గుడి లింగయ్య, బాలసాని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రపంచ పేపర్ బ్యాగుల దినోత్సవం



**తంగళ్ళపల్లి, నేటి ధాత్రి:**

అందులో భాగంగా శ్రీ సరస్వతి శుభోదయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులతోనే బస్టాండ్ ఆవరణలో ర్యాలీ చేయడం జరిగింది. ప్రపంచ పేపర్ బ్యాగుల దినోత్సవం సందర్భంగా వాటి యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది పేపర్ బ్యాగులు అనే వాడాలి ప్లాస్టిక్ బ్యాగ్రౌండ్ వాడకూడదు అని నినాదాలు చేయడం జరిగింది పేపర్ బ్యాగులు వాడడం మూలంగా పేపర్ బ్యాగులు వేస్టేజ్ ని పారేసినచో ఒక మూడు నెలల్లో మట్టిలో కలిసిపోయి అవి మొక్కలకు సేంద్రియేరుగా ఉపయోగపడతాయి అదే ప్లాస్టిక్ బ్యాగులు, అదే వాటర్ బాటిల్ ఇవన్నీ కూడా కొన్ని కోట్ల మంది కొన్ని కోట్ల వాటర్ బాటిల్స్ అన్నీ కూడా ఇవి బయట పారేయడం జరుగుతుంది ఇవన్నీ క్రమేపీ క్రమేపి కొట్టుకుపోయి ఇవన్నీ కూడా సముద్రంలో కలిసిపోతున్నాయి సముద్రంలో కలిసినప్పుడు సంవత్సరాల వరకు కూడా అవి వాటిలో కరగకుండా వాతావరణాన్ని కాలుష్యాన్ని చేయడం జరుగుతుంది అందులో భాగంగా వాటిలో విడుదలైన విష పదార్థాల నుంచి మానవాళికి రకరకాల శ్వాస సంబంధ వ్యాధులు రావడం జరుగుతుంధి సముద్రంలో కరగకుండా అవి మొత్తం సముద్రాన్ని నిండిపోవడం జరుగుతుంది ఆ నిండిపోవడం మూలంగా సముద్రం పక్కకు ఉన్నటువంటి తీర ప్రాంతాల వాళ్లకు వాళ్లకు నష్టం కావడం జరుగుతుంది ఈ విధంగా సునామీ ఏర్పడి ప్రపంచ దేశాలకు మానవాళికి ముప్పుగా ఏర్పడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ సంచులు వాడకుండా పేపర్ బ్యాగులను వాడండి ప్రకృతిని కాపాడవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉంది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి రెస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సందీప్ మమత తిరుమల శ్రీనివాస్ ప్రణయ్ పాల్గొన్నారు

# ప్రజా దర్బార్ (గ్రీవెన్స్)



**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, నేటిధాత్రి:**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు , రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్న, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐటిడిఏ) ఏటూరు నాగారం చిత్రా మిశ్రా, జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, జిల్లా అటవీ అధికారి బత్తుల విశాల్ సంబంధిత జిల్లా అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు...

# ఎమ్ సి పి కమిటీ నూతన పాస్టర్స్ అధ్యక్షుడుగా ఐతు డేవిడ్




**ముత్తారం, నేటిధాత్రి:**

ముత్తారం మండల కేంద్రం లోని కల్వరి సువార్త సంఘం లో ఎమ్ సి పి పాస్టర్స్ సహవాస కూడిక ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సహవాసంలో కూడికలో పాస్టర్స్ అందరు కలిసి నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది ఎమ్ సి పి గౌరవ సలహాదరుడిగా ఐతు ఎలీషా ఎమ్ సి పి పాస్టర్స్ అధ్యక్షుడిగా ఐతు డేవిడ్ ఉపాధ్యక్షుడుగా ఆర మల్ల దైవ కృపాకర్ కార్యదర్శిగా కన్నూరి అశోక్ ఉప కార్యదర్శిగా పాస్టర్ జోషి కోశాధికారిగా శనిగరపు జయరాజు కమిటీ సభ్యులుగా మంథని నవీన్ కుమార్ పాస్టర్ సుదర్శన్ కాసిపేట జోసెఫ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో పాస్టర్స్ సుదర్శన్ బెంజిమెన్ రాజకుమార్ పాల్గొన్నారు

# మట్టేవాడ ట్రాఫిక్ సి.ఐ ని కలిసిన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు

**నేటిధాత్రి, వరంగల్**

వరంగల్ మట్టెవాడ సీఐగా రామకృష్ణ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిన సన్మానం చేయడం జరిగింది. సీఐ రామకృష్ణ మాట్లాడుతూ సిటీలో ఎక్కడ కూడా అక్రమాలు అన్యాయాలు జరగకుండా చూస్తానని ప్రజలందరూ ఎప్పుడూ కూడా జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్య



క్షులు ఈసంపెల్లి సంజీవ, ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కలకొట్ల జయరాం, రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకటి కుమార్, గుండా రమేష్, హరిచంద్రునాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బోల్లం సంజీవ, నాయకులు దిడ్డి సదానందం పాల్గొన్నారు.




# ప్రపంచంలో ఎక్కువ బలవన్మరణాలు మనదేశంలోనే

- 2022లో 1.71 లక్షల మంది ఆత్మహత్య
- ఒత్తిడి, నిరాశ నిస్పృహలతో కఠిన నిర్ణయం
- బలయ్యేది ఎక్కువగా పేదలు, రోజు కూలీలే
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆరోగ్య నిపుణులు

న్యూఢిల్లీ, నేటిధాత్రి: దేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి సంఖ్య పెరిగిపోతున్నది. ప్రపంచంలో ఎక్కువ బలవన్మరణాలు నమోదవుతున్నది భారత్ లోనే అని గణాంకాలు చెప్తున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశంలో 1.71 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు. 2021 కంటే ఇది 4.2 శాతం, 2018 కంటే 27 శాతం ఎక్కువ. గతంలో ఎన్నడూ లేని విధంగా లక్ష జనాభాకు ఆత్మహత్యల రేటు 12.4గా నమోదయ్యింది. ఈ నేపథ్యంలో దేశంలో పెరుగుతున్న ఆత్మహత్యల పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభంగా పేర్కొంటున్నారు. సుప్రీంకోర్టు సైతం ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో ఆత్మహత్యల నివారణకు తీసుకునే చర్యలపై 4 వారాల్లోగా నివేదిక ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది.

### మానసిక సమస్యలే ప్రధాన కారణం

దేశంలో పెరుగుతున్న ఆత్మహత్యలకు మానసిక సమస్యలే ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెప్తున్నారు. పని, ఆర్థిక అంశాలు, ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు వంటి సమస్యల కారణంగా మొదలయ్యే ఒత్తిడి క్రమంగా మనిషిని బలహీనం చేస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. ముందుగా ఒత్తిడి మొదలై ఆందోళన, నిరాశగా మారుతుందని, ఇవి ఆత్మహత్యలకు కారణమవుతాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైకియాట్రి అండ్ బిహేవియరల్ సైన్స్ వైస్ చైర్‌పర్సన్ రాజీవ్ మెహతా తెలిపారు. ఇప్పుడు దేశ ప్రజారోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సంక్షోభం ఆత్మహత్యలే.యువత మరణాలకు ప్రధాన కారణం ఇదే. తీవ్రమైన ఒత్తిడి కారణంగానే ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొనే పేదలే ఎక్కువగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒంటరితనం కూడా ప్రధాన కారణమే.




**దేశంలో ఆత్మహత్యలు (ఎన్‌సీఆర్‌బీ గణాంకాలు)**

| | | |
|---|---|---|
| 2018 | – | 1,34,516 |
| 2019 | – | 1,39,123 |
| 2020 | – | 1,53,052 |
| 2021 | – | 1,64,033 |
| 2022 | – | 1,70,921 |

# ఆడతోడు కోసం మగసింహాల సాహసం

- మొసళ్లను కూడా లెక్కచేయకుండా నదిలో 1.3 కిలోమీటర్లు ఈదాయి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఆడతోడు కోసం అలమటించి పోయిన రెండు సోదర సింహాలు ఓ నదిని 1.3 కిలోమీటర్లు ఈది అవతలి ఒడ్డుకు చేరుకున్నాయి. ఉగాండాలోని క్వీన్ ఎలిజబెత్ నేషనల్ పార్క్‌లో జరిగిందీ ఘటన. ఆ నది మొత్తం మొసళ్లు, నీటి ఏనుగులతో నిండి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ లెక్కచేయకుండా ఈదాయి. రెండు సింహాలలో ఒకటైన జాకబ్ క్వీన్ ఎలిజబెత్ పార్కులో పదేండ్లుగా నివసిస్తున్నది. ఇది వేటగాళ్ల ఉచ్చులో చిక్కుకుని కాలు కోల్పోయింది. అయినప్పటికీ సోదర సింహంతో కలిసి రెండు సరస్సులను కలిపే జలమార్గాన్ని విజయవంతంగా దాటింది. పార్కులో ఆడసింహాల కోసం విపరీతమైన పోటీ ఉంది. ఈక్రమంలో ఓ ఆడతోడు కోసం మరో మగ సింహాల గుంపుతో పోరాడి ఓడిపోయాయి. ఆ తర్వాత ఇవి రెండూ నదికి ఆవలివైపున ఉన్న ఆడ సింహాల కోసం ప్రమాదకరమైన ప్రయాణం చేసి ఉండొచ్చని ఆస్ట్రేలియాకు చెందిన అధ్యయనకర్త అలెక్స్ బ్రాజ్‌కోవ్‌స్కీ తెలిపారు.



# అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వాలి

న్యూఢిల్లీ, నేటిధాత్రి: బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వడాన్ని కోర్టులు తగ్గించుకోవాలని, ఎటువంటి కారణం లేకుండా మెకానికల్‌గా స్టే ఆదేశాలు ఉండరాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ రిలీఫ్‌ను అడ్డుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాషితో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. చాలా క్యాజువల్‌గా బెయిల్‌పై స్టే ఇచ్చి, నిందితుడి స్వేచ్ఛను అడ్డుకోరాదు అని ధర్మాసనం తెలిపింది. ఉగ్రవాదం లాంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని స్టేతో అడ్డుకోవచ్చు అని, కానీ ప్రతి కేసులో నిందితుడి స్వేచ్ఛను హరించలేమని, ఇది ప్రమాదకరంగా మారుతుందని, అప్పుడు ఆర్టికల్ 21 పరిస్థితి ఏంటని సుప్రీం బెంచ్ ప్రశ్నించింది. మనీల్యాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న పర్విందర్ సింగ్ ఖురానా వేసిన పిటీషన్‌పై సుప్రీం ఈ తీర్పును ఇచ్చింది. పర్విందర్ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఆదేశాలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. దీంతో ఆ నిందితుడు సుప్రీంను ఆశ్రయించారు. చాలా క్యాజువల్ పద్ధతిలో బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వరాదు అని కోర్టులకు సుప్రీం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై షాక్ వ్యక్తం చేసిన సుప్రీం.. ఒకవేళ ఆ వ్యక్తి ఉగ్రవాది కానప్పుడు, అతనికి స్టే విధించాల్సిన అవసరం ఏమి ఉందని జస్టిస్ ఓకా తెలిపారు.



# ఇది మన దేశీ స్పేస్‌స్టేషన్ ఐఎస్ఎస్‌కు దీటుగా బీఏఎస్

- ఐఎస్ఎస్‌కు దీటుగా అన్నిరకాల ఏర్పాట్లు
- ఏకకాలంలో 16 మంది కూడా ఉండొచ్చు
- 2027 నాటికి సిద్ధం: బెంగళూరు స్టార్టప్



హైదరాబాద్, నేటిధాత్రి:
అంతరిక్ష వ్యోమగాములు సేదతీరడానికి, పరిశోధనలు నిర్వహించడానికి అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఐఎస్ఎస్) సేవలు అందిస్తున్నది. అమెరికా, రష్యా, జపాన్, ఐరోపా, కెనడా సంయుక్తంగా దీన్ని నిర్వహిస్తున్నాయి. అయితే, వినువీధుల్లో అద్భుత విజయాలు సాధిస్తున్న భారత్‌కు ఇప్పటికీ సొంతంగా స్పేస్‌స్టేషన్ లేదు. భారతీయ అంతరిక్ష స్టేషన్ (బీఏఎస్) పేరిట ఇస్రో ఓ స్పేస్‌స్టేషన్‌ను నిర్మించాలనుకొన్నప్పటికీ అది అందుబాటులోకి రావడానికి 2035 వరకూ వేచిచూడాలని కేంద్రప్రభుత్వమే వెల్లడించింది. ఇలాంటి సమయంలో బెంగళూరుకు చెందిన ఆకాశలబ్ధి అనే స్టార్టప్ కంపెనీ స్పేస్‌స్టేషన్ నిర్మాణానికి సిద్ధమైంది. 2027నాటికి ఈ స్పేస్‌స్టేషన్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధంచేసినట్టు కంపెనీ సీఈవో సిద్ధార్థ్ జేనా తెలిపారు. ఈ మేరకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో జట్టుకట్టనున్నట్టు తెలిపారు. తమ స్పేస్‌స్టేషన్‌లో ఏకకాలంలో 6-16 మంది ఉండొచ్చని, అంతరిక్షంలోని గ్రహ శకలాలు, రేడియేషన్ నుంచి రక్షించే అన్నిరకాల ఏర్పాట్లు ఐఎస్ఎస్‌కు దీటుగా తమ స్పేస్‌స్టేషన్‌లో ఉంటాయని పేర్కొన్నారు. ఐఎస్ఎస్‌తో పోలిస్తే తమ స్టేషన్ ఎంతో చవకైనదని వెల్లడించారు. 2030లో ఐఎస్ఎస్ జీవితకాలం ముగియనున్నది. దీన్ని కూల్చేసే కాంట్రాక్ట్‌ను కూడా నాసా.. స్పేస్‌ఎక్స్‌కు ఇవ్వడం గమనార్హం.

### ఏమిటీ స్పేస్‌స్టేషన్?

రోదసి ప్రయోగాలు ఊపందుకొన్న నేపథ్యంలో వ్యోమగాములు పరిశోధనలు చేసుకోవడానికి, రోదసి యాత్రికులు సేదతీరడానికి ఆకాశలబ్ధి సంస్థ 'ఎక్స్‌పాండబుల్ స్పేస్ హ్యాబిటేట్' (ఎక్స్ఎస్‌హెచ్) పేరిట ఓ స్పేస్‌స్టేషన్‌ను నిర్మించనున్నది. 2023 నవంబర్‌లోనే దీనికి సంబంధించిన ప్రొటోటైప్ 'అంతరిక్ష హబ్' డిజైన్‌ను ఐఐటీ-రూర్కీ, ఐఐఎస్-బెంగళూరులో సిద్ధంచేసింది.

# అస్సాంలో గాంధీ విగ్రహం తొలగింపు



గౌహతి, నేటిధాత్రి:
అస్సాంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని తొలగించారు. టిన్సుకియా జిల్లాలోని దూమ్‌దూమాలో క్లాక్ టవర్ నిర్మాణం కోసం ఈ చర్యకు పాల్పడ్డారు. గాంధీ చౌక్‌లో ఉన్న 5.5 అడుగుల మహాత్మా గాంధీ విగ్రహాన్ని తవ్వి అక్కడి నుంచి తొలగించారు. ఇది వివాదానికి దారితీసింది. దీంతో విద్యార్థి సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. ఆల్ అస్సాం స్టూడెంట్ యూనియన్ (ఏఏఎస్‌యూ) నిరసనలు చేపట్టింది. కాగా, గాంధీ మనవడు తుషార్ గాంధీ కూడా విగ్రహం తొలగింపుపై మండిపడ్డారు. 'అస్సాంలోని బీజేపీ ప్రభుత్వం దిబ్రూగఢ్‌లో బాపు విగ్రహం స్థానంలో క్లాక్ టవర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడంలో ఆశ్చర్యం లేదు' అని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా ప్రభుత్వం చర్యను తప్పుపట్టారు. మరోవైపు గాంధీ విగ్రహం తొలగింపు గురించి తనకు తెలియదని అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ తెలిపారు. 'జిల్లా యంత్రాంగం తీసుకున్న ఈ నిర్ణయం గురించి నాకు తెలియదు. వాస్తవం ఏమిటో తెలుసుకుంటా. మహాత్మా గాంధీకి అస్సాం చాలా రుణపడి ఉంది. నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ గ్రూపింగ్ ప్లాన్ కింద అస్సాంను పాకిస్థాన్‌లో చేర్చాలని కోరినప్పుడు భారతరత్న గోపీనాథ్ బోర్డోలోయ్‌కు గాంధీ అండగా నిలిచారు' అని అన్నారు.

# నదిలో కొట్టుకుపోయిన రెండు బస్సులు.. 66 మంది గల్లంతు!

ఖట్మండూ, నేటిధాత్రి:
హిమాలయ దేశం నేపాల్‌లో కొండచరియలు విరిగిపడటంతో ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులు నదిలోకి దూసుకెళ్లాయి. దీంతో 66 మంది ప్రయాణికులు గల్లంతయ్యారు. ఏంజెల్ బస్సు, గణపతి డీలక్స్ దేశ రాజధాని ఖట్మండూకి వెళ్తున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 3 గంటలకు సెంట్రల్ నేపాల్‌లోని మదన్-ఆశ్రిత్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో అదుపుతప్పిన రెండు బస్సులు త్రిశూలి నదిలో పడిపోయాయి. నదీ ప్రవాహ తీవ్రతతో అవి రెండు కొట్టుకుపోయాయని ప్రభుత్వ ప్రతినిధి ఖిమా నంద భుసాల్ చెప్పారు. ఓ బస్సులో 24 మంది ఉండగా, మరో బస్సులో 41 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. గల్లంతైనవారికోసం గాలిస్తున్నామని చెప్పారు. అయితే ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నదని తెలిపారు. కాగా, నేపాల్‌లో వర్షాకాలం జూన్‌లో మొదలై సెప్టెంబర్‌లో ముగుస్తుంది. ఈ సమయంలో హిమాలయదేశంలో భారీ వర్షాలు కురుస్తాయి. దీంతో విరివిగా కొండచరియలు విరిగిపడుతూ ఉంటాయి.




# బీహార్‌లో పిడుగుపాటుకు ఐదుగురు మృతి 18 మంది విద్యార్థులకు గాయాలు

డేస్క్, నేటిధాత్రి:
దేశంలో వరుస పిడుగుపాటు మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మూడు రోజుల క్రితం బీహార్‌లో పిడుగుపాటు కారణంగా 12 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బుధవారం ఉత్తరప్రదేశ్‌లో 38 మంది చనిపోయారు. ఇప్పుడు మరోసారి బీహార్ రాష్ట్రంలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. సుమారు 18 మంది విద్యార్థులు గాయాలపాలయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుబని జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఈ మరణాలు నమోదయ్యాయి. ముందుగా ఫుల్పరాస్ బ్లాక్ పరిధిలోని బత్నాహా గ్రామంలో అర డజనుకుపైగా ప్రజలు వ్యవసాయ పొలాల్లో పనులు చేసుకుంటున్నారు. ఆ సమయంలో ఒక్కసారిగా పిడిగుపడింది. దీంతో మకున్ సూఫీ, అషినా ఖాతూన్ అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా.. మరో బాధితుడు ఖుతౌనా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. మరో ఘటన బాబుబర్హి బ్లాక్ పరిధిలోని దుమారియా గ్రామంలో చోటు చేసుకుంది. అక్కడ సంగీతా దేవి, మంజు దేవి పిడుగుపాటుకు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నితీష్ కుమార్ స్పందించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ మేరకు మరణించిన ప్రతి బాధిత కుటుంబానికి రూ. 4లక్షల పరిహారం ప్రకటించారు.

### 18 మంది విద్యార్థులకు గాయాలు..

మరో ప్రాంతంలో పిడుగు పడిన ఘటనలో 18 మంది విద్యార్థులు గాయాలపాయల్యారు. తరారీ బ్లాక్ పరిధిలోని బర్కా గావ్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. గాయపడిన విద్యార్థులు సదర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు తెలిపారు. గాయపడిన విద్యార్థులు నిషా కుమారి, ప్రియా కుమారి, సగుఫ్తా, ప్రియాంషు కుమారి, సంగీత కుమారి, రీటా కుమారి, ముస్కాన్ కుమారి, మధు కుమారి, నేహా కుమారి, రుక్సానా ఖాటూన్, అంజు కుమారి, కిస్నే కుమారి, అనీషా కుమారి, ముస్కాన్ కుమారి, అమృత కుమారి, శాంతి కుమారిగా గుర్తించారు.






# నవీన్ పోలిశెట్టికి ఫెయిల్యూర్ ఫోబియా!

ప్రస్తుతం మన తెలుగు ప్రేక్షకులలో క్రేజ్‌తో పాటు మార్కెట్ ఉన్న కథానాయకులు చాలా తక్కువ మందే ఉన్నారు. అందులో ఒకరు నవీన్ పోలిశెట్టి. నవీన్ స్పాంటేనియస్ ఫన్ కు చాలా మంది అభిమానులు ఉన్నారు. ఇతని మొదటి సినిమా కామెడీ థ్రిల్లర్ ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ. ఈ సినిమా 2019లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అదే సంవత్సరం హిందీ సినిమాల్లోను ప్రవేశంచి %–%చిచోర అనే చిత్రంలో కీలక పాత్ర పోషించాడు. ఆ సినిమా కూడా చాలా పెద్ద హిట్ అయ్యింది. తరువాత 2021లో అనుదీప్ దర్శకత్వంలో రూపొందిన %–%జాతి రత్నాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమాలో శ్రీకాంత్ పాత్రకు నవీన్ పోలిశెట్టికి సైమా అవార్డులలో ఉత్తమ నటుడి అవార్డు గెలుచుకున్నాడు. మళ్ళీ రెండేళ్ళ తరువాత 2023లో అనుష్క శెట్టి హీరోయిన్ గా నవీన్ నటించిన చిత్రం %–%మిస్ శెట్టి%ొ%.. మిస్టర్ పోలిశెట్టి ఈ సినిమా కూడా మంచి విజయాన్ని తెచ్చిపెట్టింది. ఈ విధంగా తెలుగు మరియు హిందీ పరిశ్రమలలో వరుసగా నాలుగు బ్లాక్ బస్టర్ చిత్రాలను సాధించాడు పోలిశెట్టి. దాదాపుగా ఒక సంవత్సరం నుంచి నవీన్ ఏ సినిమా చేయలేదు . ఎందుకంటే నవీన్ పోలిశెట్టికి ఫెయిల్యూర్ ఫోబియా ఉందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏ సినిమా చేసిన హిట్ కొట్టాల్సిందే లేకపోతే కెరీర్ ఆగి పోతుందనే భయం ఉందని టాక్. ఆ ఫోబియాతోనే నవీన్ పోలిశెట్టి ఇప్పటి వరకు ఎన్ని కథలు విన్నా ఓకే చేయలేదు. ప్రస్తుతం ఇక్కడ ఉండటం లేదు అమెరికాలో ఉన్నట్లు చెబుతున్నారు. అక్కడ ఓ చిన్న యాక్సిడెంట్ అయ్యిందని, ఆ కారణంగానే అక్కడే ఉన్నారని సన్నిహితులు అంటున్నారు. నవీన్ కామెడీ టైమింగ్ జనాలందరిని ఆకట్టుకుంటుంది. ఒక సినిమా విజయం వెనుక చాలా కారణాలు ఉంటాయి. నవీన్ పోలిశెట్టి ఫెల్యూర్ ఫోబియాని వదిలిపెట్టి మళ్లీ సినిమాలు తీయడం మొదలు పెట్టాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.



# స్టన్నింగ్ లుక్‌తో అశ్విన్ బాబు శివం భజే రిలీజ్ అప్‌డేట్

హిడింబ సినిమాతో మంచి హిట్టందుకున్నా టాలీవుడ్ నటుడు అశ్విన్ బాబు  ఈ టాలెంటెడ్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం శివం భజే అప్సర్ దర్శకత్వం వహిస్తున్నాడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ అర్బాజ్ ఖాన్ కీ రోల్ పోషిస్తున్నాడు. దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటిస్తున్నది. తాజాగా ఈ మూవీ నుంచి సరికొత్త లుక్ రిలీజ్ చేసి సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నారు. భయానకంగా ఉన్న కన్ను లుక్ కనిపిస్తుండగా.. బ్యాక్ డ్రాప్‌లో ఇండియా మ్యాప్‌ను చూడొచ్చు. ఈ చిత్రం విడుదల తేదీని ఇవాళ సాయంత్రం 5:05 గంటలకు ప్రకటించనున్నట్టు తెలియజేశారు. న్యూ ఏజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా కామెడీ, డ్రామా, థ్రిల్లర్ అంశాలతో సాగే ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తయినట్టేనని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీలో హైపర్ ఆది, సాయిధీన, తులసి, దేవిప్రసాద్, అయ్యప్ప శర్మ తదితరులు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి దాశరథి శివేంద్ర కెమెరామెన్ కాగా.. వికాస్ బడిస సంగీతం అందిస్తున్నారు.

# ధనుష్‌తో యానిమల్ భామ త్రిప్తి దిమ్రి ప్రేమాయణం

'యానిమల్' చిత్రంతో బాలీవుడ్ నాయిక త్రిప్తి దిమ్రి జాతకం ఒక్కసారిగా మారిపోయింది. ఆ సినిమా తర్వాత ఈ భామ డేట్స్ కోసం బాలీవుడ్ అగ్ర దర్శకనిర్మాతలు పోటీ పడ్డారు. ప్రస్తుతం త్రిప్తి చేతిలో అరడజనుకుపైగా భారీ చిత్రాలున్నాయి. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. ధనుష్ నటిస్తున్న 'తేరే ఇష్క్ మే' చిత్రంలో కథానాయికగా త్రిప్తి పేరును ఖరారు చేశారు. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. ధనుష్–ఆనంద్ ఎల్ రాయ్ కాంబినేషన్‌లో వచ్చిన 'రాన్‌జనా' విషాద ప్రేమకథగా ప్రేక్షకుల్ని మెప్పించింది. దాదాపు పదేళ్ల విరామం తర్వాత వీరిద్దరు కలిసి పనిచేస్తుండటంతో 'తేరే ఇష్క్ మే' చిత్రంపై ఇప్పటికే అంచనాలు ఏర్పడ్డాయి. 'రాన్‌జనా' తరహాలోనే వారణాసి నేపథ్య కథాంశంతో 'తేరే ఇష్క్ మే' చిత్రం తెరకెక్కనుందని చెబుతున్నారు. ఈ సినిమా లో ధనుష్ ప్రేమికురాలిగా త్రిప్తి దిమ్రి కనిపించనుంది. అక్టోబర్‌లో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది. త్రిప్తి డిమి నటించిన తాజా చిత్రం 'బ్యాడ్‌న్యూస్' ఈ నెల 19న ప్రేక్షకుల ముందు .కురానుంది.



# కమల్ హాసన్ సేమ్ మ్యాజిక్ రిపీట్ చేశాడా..?

ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై ప్రయోగాలు చేసే విషయంలో ఎంతటి రిస్క్ అయినా చేసే యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఉలగనాయగన్ కమల్ హాసన్  ఇండియాను పట్టి పీడిస్తున్న అవినీతి, లంచం లాంటి అంశాలను కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో భారతీయుడు సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై చూపించి.. అప్పట్లోనే గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు శంకర్.

ఈ స్టార్ డైరెక్టర్ మళ్లీ 28 ఏండ్ల తర్వాత ఉలగనాయగన్ అదే కథాంశంతో తెరకెక్కించిన సీక్వెల్ ఇండియన్ 2 (%×అుఖుఅ% 2). దశావతారంలో స్టన్నింగ్ గెటప్స్‌తో మెస్మరైజ్ చేసిన కమల్ హాసన్.. భారతీయుడు 2లో కూడా అలాంటి అవతారాల్లోనే కనిపించాడు. సిల్వర్ స్క్రీన్‌పై ఆల్ టైమ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ కాంబోలో వచ్చిన ఇండియన్ 2 మరి ఫైనల్‌గా నేడు తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో భారతీయుడు 2గా విడుదలైంది. ఇప్పటివరకు థియేటర్లు, సోషల్ మీడియాలో వచ్చిన టాక్ ప్రకారం ఇండియన్ 2 ఎలా ఉందో తెలుసుకుందాం..

## తారాగణం..

కమల్ హాసన్, కాజల్ అగర్వాల్, సిద్దార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ఎస్‌జే సూర్య, గుల్షన్ గ్రోవర్, బాబీ సింహా తదితరులు

కథ, దర్శకత్వం: శంకర్

డైలాగ్స్ : బి జయమోహన్, కబిలన్ వైరముత్తు, లక్ష్మి శ్రవణ కుమార్

నిర్మాణ సంస్థలు: లైకా ప్రొడక్షన్స్, రెడ్ జియాంట్ మూవీస్

నిర్మాతలు: సుబాస్కరన్, ఉదయనిధి స్టాలిన్

## సినిమా ఎలా మొదలైంది.. కథ ఏంటంటే..?

అవినీతి అంశాల చుట్టూ తిరిగే సన్నివేశాలతో శంకర్ స్టైల్‌లో మొదలవుతుంది ఇండియన్ 2. మెల్లగా సిద్దార్థ్ సింపుల్ ఇంట్రడక్షన్‌తో సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇస్తాడు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకీ ఎలా పెరిగిపోతుందో తెలియజేసేలాసిద్దార్థ్ అండ్ గ్యాంగ్ సోషల్ మీడియాలో వీడియోలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తుంటారు. అటు నుంచి రకుల్ ప్రీత్ సింగ్ పరిచయం ఉంటుంది. కట్ చేస్తే.. కథ తైవాన్‌కు మారిపోతుంది.

ఇక మొదటి సాంగ్ టైం.. క్యాలెండర్ సాంగ్‌తో బాలీవుడ్ యాక్టర్ గుల్షన్ గ్రోవర్ స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. అసలు ఇండియన్ 2ఎంట్రీ ఎప్పుడెప్పుడు ఉంటుందా..? అని ఎదురుచూస్తున్న ప్రేక్షకుల కోసం ఉలగనాయగన్ వస్తాడు. సేనాపతిగా ఎంట్రీ ఇచ్చిన కమల్ హాసన్ మార్షల్ ఆర్ట్స్‌లో స్కిల్స్‌ను సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేసే సన్నివేశాలుంటాయి. ఇక అవినీతి రాజ్యమేలుతున్న భారతదేశంలోకి సేనాపతి ప్రవేశం అనివార్యమైన సందర్భంలో ఇండియాలో ల్యాండింగ్ అవుతాడు సేనాపతి. ఇప్పుడు సేనాపతిగా టైటిల్ రోల్‌ను ఎలివేట్ చేసేలా తాత వస్తడే సాంగ్ ఉంటుంది. శంకర్ మార్క్ విజువల్స్‌తో గ్రాండ్‌గా సాగే ఈ పాట సినిమాకు హైలెట్‌గా చెప్పొచ్చు. అనంతరం సిద్దార్థ్ అండ్ గ్యాంగ్‌పై వచ్చే కొన్ని సన్నివేశాలుంటాయి.

## సెకండాఫ్ ఇలా..

ఇక బాబీ సింహా చుట్టూ తిరిగి ఇన్వెస్టిగేటివ్ సన్నివేశాలతో సెకండాఫ్ షురూ అవుతుండగా.. మరోవైపు రకుల్ ప్రీత్ సింగ్ ఫ్యామిలీ సీన్లు వస్తాయి. అప్పటిదాకా ఒక మాదిరిగా సాగిన కథ కొంచెం సీరియస్ మూడ్‌లో వచ్చేస్తుంది. ఇక్కడే తెలుగు వెర్షన్‌లో రాంచరణ్ అభిమానులకు ఒక సర్‌ప్రైజ్ ఉంటుంది. కొన్ని భావోద్వేగ సన్నివేశాల తర్వాత కీలక మలుపు ఎంటో తెలుస్తోంది. కమల్ హాసన్ చేజింగ్ సీక్వెన్స్, ముష్కరమూకలతో ఫైట్ సీక్వెన్స్ వన్ మ్యాన్ షోలా సాగుతుంది. చిన్నపాటి ట్విస్ట్ ఇస్తూ ఊహించని విధంగా సినిమాకు శుభం కార్డు పడుతుంది.

## ఎలా ఉందంటే..?

కమల్ హాసన్, సిద్దార్థ్ అండ్ గ్యాంగ్ సన్నివేశాలతో ఒకే అన్నట్టుగా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు బాగానే వర్కవుట్ అయినా.. మరికొన్ని సీన్లు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో ఫెయిలయ్యాయనే భావన ప్రేక్షకుల్లో కలుగుతుంది. విజువల్స్ క్లీన్‌గా ఉన్నప్పటికీ.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇంకా గట్టిగా ఇచ్చి ఉంటే బాగుంటుందని మూవీ వలర్స్ అభిప్రాయపడుతున్నారు.

## వన్ మ్యాన్ ఆర్మీ షోలా..

కమల్ హాసన్ స్టన్నింగ్ పర్‌ఫార్మెన్స్‌తో వన్ మ్యాన్ ఆర్మీ షోలా సెకండాఫ్ సాగుతుంది. ఎప్పటిలాగే మరో బలమైన సామాజిక సందేశాన్ని అందించే ప్రయత్నం చేశాడు శంకర్. కానీ ఈ సారి మాత్రం ఎగ్జిక్యూషన్‌లో కొంత వెనకబడ్డాడనే టాక్ వస్తోంది. చివరి 30 నిమిషాల్లో వచ్చే సన్నివేశాలు మాత్రం కళ్లార్పకుండా చూసేలా గూస్‌బంప్స్ తెప్పించే సన్నివేశాలతో సాగుతుంది. శంకర్‌కు పర్‌ఫెక్ట్ కమ్ బ్యాక్ ఇది అని అంటున్నారు నెటిజన్లు. సాధారణంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఫస్ట్ పార్టు సక్సెస్ అయినంతగా సీక్వెల్స్ అవవు. భారతీయుడు 2 కూడా ఇదే రూట్‌లో పయనిస్తూ ఫస్ట్ పార్టుతో పోలిస్తే ప్రేక్షకులను ఇంప్రెస్ చేయడంలో వెనకపడిందని పలువురు నెటిజన్లు చెబుతున్నారు.

# ఫిల్మ్ ఫేర్ అవార్డ్సులో సాయి పల్లవి అరుదైన రికార్డు

మలయాళం నుంచి ఎంట్రీ ఇచ్చి తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల జాబితాలో ముందు వరుసలో ఉంటుంది సాయిపల్లవి  మలయాళంలో ప్రేమమ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి మలర్ అనే పాత్రతో కుర్రకారు హృదయాలను దోచుకుంది. ఆ తర్వాత తెలుగులో ఫిదా సినిమాలో భానుమతి పాత్రతో మంచి మార్కులు సంపాదించడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత లవ్ స్టోరీ, గార్గి, విరాటపర్వం, శ్యామ్ సింగరాయ్ వంటి సినిమాలతో సూపర్ క్రేజ్ సంపాదించింది. అయితే ఈ భామ తాజాగా ఫిలింఫేర్ అవార్డ్సులో అరుదైన ఘనతను అందుకుంది. ఇప్పటివరకు ఎవరు అందుకోని విధంగా ఏకంగా ఆరు ఫిలిం ఫేర్ అవార్డులు అందుకుని రికార్డు సృష్టించింది.  సౌత్ ఫిలిం ఇండస్ట్రీ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ 2023 జాబితా విడుదలైన విషయం తెలిసిందే. 68వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ( 68 శీట  జాబితాను గురువారం నిర్వాహకులు ప్రకటించగా.. ఇందులో సాయి పల్లవి సత్తా చాటింది. 'గార్గి' చిత్రానికి తమిళంలో ఉత్తమ నటిగా అలాగే 'విరాటపర్వం' సినిమాకు తెలుగులో క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ నటిగా రెండు భాషల్లో అవార్డులు దక్కించుకోని రికార్డు సృష్టించింది. దీంతో సౌత్ ఇండియాలో అతి తక్కువ కాలంలో ఆరు సార్లు ఫిలింఫేర్ అవార్డు దక్కించుకున్న కథానాయికగా సాయి పల్లవి రికార్డు సాధించింది.








